# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 25, మార్చి 2023 | 16 పేజీలు


## రాజన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు



2లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 51

సహర్
ఉ॥ 05 : 26





# ఎన్నికలలో పోటీకి సిద్ధం

## గల్ఫ్ జెఏసి వ్యూహాలు




అసెంబ్లీ ఎన్నికలలో భారీగా నామినేషన్లకు ఎత్తులు

పసుపు బోర్డు తరహాలో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమం

ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను మోసం చేయడమే కారణం

ఎడారి దేశాల నుండి ఉత్తర తెలంగాణ వరకు గల్ఫ్ గాలి

గల్ఫ్ జెఏసి ఆధ్వర్యంలో గ్రామాలలో రాజకీయ మంతనాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎన్నికలలో గల్ఫ్ కార్మికులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైంది. దీంతో గల్ఫ్ కార్మికులు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మొత్తంలో నామినేషన్లు వేయడానికి వ్యూహాలు పన్నుతున్నారు. అటు గల్ఫ్ దేశాలలోని ప్రవాసి సంఘాలు, ఇటు తెలంగాణలోని వలస కార్మిక సంఘాలు కలిసి తమ హక్కుల సాధనకు గల్ఫ్ జెఏసిగా ఏర్పడి ఉద్యమాన్ని ఉధృతం చేయడంతో రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. గల్ఫ్ కార్మికులకు సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు గత ఎనిమిదన్నర ఏళ్లుగా అమలుకు నోచుకోవడం లేదు. అధికార బిఆర్ఎస్ పార్టీ గల్ఫ్ కార్మికుల వారి కుటుంబ సభ్యుల దృష్టిలో మోసం చేసిన పార్టీగా భావిస్తున్నారు. గల్ఫ్ ప్రభావితం ఉత్తర తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు గల్ఫ్ కార్మికుల సమస్యలను ప్రధాన ఎజెండాగా చేసుకొని వ్యూహాత్మకంగా ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు.

2 లో..

## వసతి గృహంలో చేపట్టిన అధునికరణ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంత్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** గంభీరావుపేట మండలం కేంద్రంలో ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహంలో చేపట్టిన మరమ్మత్తుల పనులను అంబేద్కర్ జయంతిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. 2లో...

## ఏసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

### సిసి రోడ్డు బిల్లు చెక్కు గురించి డబ్బులు డిమాండ్

### ఏసిబిని ఆశ్రయించిన గ్రామ సర్పంచ్ భర్త



**సారంగాపూర్, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మి గ్రామ సర్పంచ్ భర్త ఎడమల లక్ష్మారెడ్డి నుండి రూ.10 వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ కె.భద్రయ్య తెలిపారు. 2లో...

## ప్రణాళికబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




2వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రణాళికబద్ధంగా సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

# ఎన్నికలలో పోటీకి సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

ఉత్తర తెలంగాణలో గల్ఫ్ గాలి వీస్తున్నది..: తెలంగాణలోని ప్రతి పక్ష పార్టీలు కాంగ్రెస్,బిజెపి,బిఎస్పీ,వైఎస్సార్‌సిపి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు ప్రజాక్షేత్రం నుండి వెళ్లి పాదయాత్రలు,ప్రజల వద్దకు మంచికి,చెడుకు వెళ్లడంతో పాటు ఇతర కార్యక్రమాలు ఎంతగానో చేస్తున్నాయి.మీ జీవితంలో ప్రతీది రాజకీయమే నిర్ణయిస్తున్నప్పుడు మీ భవిష్యత్తు రాజకీయాలు ఎలావుండాలో నిర్ణయించుకోండి అనే నినాదం స్ఫూర్తితో గల్ఫ్ కార్మిక కుటుంబాలు ముందుకు వస్తున్నారు.ఖరీదైన కార్పోరేట్ రాజకీయ శక్తులను అడ్డుకొని సామాన్యులు అధికారం పొందే దిశగా కనీస ఖర్చుతో రాజకీయ అధికారం కోసం ఆలోచన చేస్తున్నారు.పసుపు బోర్డు తరహాలో గల్ఫ్ బోర్డు,ఎన్నారై పాలసీ,సాధన కోసం ఎన్నికలను ఎత్తుగడగా ఉపయోగిస్తూ గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీగా నామినేషన్‌లు వేయాలని గల్ఫ్ వర్కర్స్,పొలిటికల్ ఫోరం సమాలోచన చేస్తున్నది.మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు కాంగ్రెస్,బిజెపిలో గల్ఫ్ కార్మిక నేతలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చే ఆలోచనను ఉన్నట్లు తెలుస్తుంది.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నారై సెల్ గల్ఫ్ విభాగం కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,కోరుట్ల లేదా వేములవాడ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు.అలాగే తెలంగాణ బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిలీస్ట్ కన్వీనర్ నరేంద్ర పన్నీరు జగిత్యాల నియోజకవర్గం నుండి బిజెపి టికెట్టుకై పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు.

**గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలు 32 వరకు..:** గల్ఫ్ వలసలు ఎక్కువ ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలను గల్ఫ్ కుటుంబాల ఓట్ల ప్రభావాన్ని కొన్ని రాజకీయ పార్టీలు సర్వే ద్వారా గుర్తించాయి.రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ టీమ్ ఇందులో ముందు వరుసలో ఉంది.పొలిటికల్ కన్సల్టెంట్ సునీల్,రేవంత్‌రెడ్డి(ఆర్‌ఆర్) టీమ్‌లు గల్ఫ్ ప్రభావాన్ని అంచనా వేసినట్లు సమాచారం.పోలీస్,ఇంటలిజెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వివరాలు సేకరించినట్లు సమాచారం.అన్ని రకాల సర్వేలు గల్ఫ్ కార్మికుల సంఘాల ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలంగాణలో గల్ఫ్ ప్రభావిత అసెంబ్లీ నియోజకవర్గాలు 32 వరకు ఉన్నాయని తెలిసిందని గల్ఫ్ వలస వ్యవహారాల పర్యవేక్షకులు మంద భీమరెడ్డి తెలిపారు.ఇందులో గ్రేటర్ హైదరాబాద్,ఓల్డ్ సిటీని పరిగణలోకి తీసుకోలేదు.ఓటర్ల సంఖ్య ప్రభావ తీవ్రతను బట్టి నియోజకవర్గాలను రెండు క్యాటగిరీలుగా వర్గీకరించారని ఆయన తెలిపారు.క్యాటగిరీ ఎ లో 14 నియోజకవర్గాలు (25 నుండి ముప్పై ఓటర్ల ప్రభావం) నిర్మల్, ముథోల్, ఖానాపూర్(ఎస్టీ), వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి (ఎస్సీ), బాల్‌కొండ, ఆర్మూర్, కోరుట్ల, జగిత్యాల,



ధర్మపురి (ఎస్సీ), ఎల్లారెడ్డిపేట, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్. క్యాటగిరీ బి లో 18 నియోజకవర్గాలు (10 నుండి 20 వేల ఓట్ల ప్రభావం) అదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూర్ (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, ముక్తాల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక, నల్లగొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలు ఉన్నాయి.

**గల్ఫ్ కుటుంబాల కోటి ఓటు బ్యాంకు...:** గల్ఫ్ కార్మికులను మచ్చిక చేసుకోవడానికి ఈ మధ్యకాలంలో తెలంగాణ రాజకీయ నాయకులు గల్ఫ్ దేశాల పర్యటనలు ఎక్కువగా పెరిగినాయి.తెలంగాణ జిల్లాల నుంచి యుఎఈ,కత్తర్, ఓమాన్,బేరేన్,సౌదీ,కువైట్,జిసిసి (గల్ఫ్ కో ఆప్సన్ కౌన్సిల్) గల్ఫ్ దేశాలకు ఉపాధి పొందుతున్న వారు 15 లక్షల నుండి 20 లక్షల మంది ఉంటారు.గత 20 ఏళ్లలో 30 లక్షల మంది గల్ఫ్ నుంచి వాపసు వచ్చి గ్రామాలలో స్థిరపడ్డారు.వీరి కుటుంబ సభ్యులు కలుపుకుంటే ఒక కోటి వరకు ఓటు బ్యాంకు ఉంటుంది.గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి చివరి బడ్జెటులోనూ ప్రభుత్వం నిధులు కేటాయించలేదు.పంజాబ్ రాష్ట్రంలో చనిపోయిన రైతులకు ఆర్థిక సాయం చేసిన సిఎం కెసిఆర్,స్వరాష్ట్ర గల్ఫ్ మృతులకు ఎలాంటి సహాయం చేయలేదు.గల్ఫ్ సంక్షేమ బోర్డుతో పోలిన సమగ్ర ఎన్నారై పాలసీ సంక్షేమానికి ఏటా రూపాయలు 500 కోట్ల బడ్జెటు గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల సాయం అనే ప్రధాన హామీలను సిఎం కెసిఆర్ విస్మరించారు.గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ లోక్‌సభ సిట్టింగ్ స్థానాలను 2019లో బిఆర్‌ఎస్ కోల్పోయింది.2019 నిజామాబాద్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత నిజామాబాద్ లోక్‌సభ స్థానంలో ఓడిపోవడానికి గల్ఫ్ సమస్యనే ఒక ప్రాధాన కారణమని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 9 ఏండ్లు గడుస్తున్నా సిఎం కెసిఆర్ గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన మాట నెరవేర్చకపోవడంతోనే గల్ఫ్ కార్మికులు గల్ఫ్ జేఎసిగా ఏర్పడి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ మంది నామినేషన్లు వేసి పోటీ చేసే ఆలోచనలో ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

# రాజన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

మొదటి పేజీ తరువాయి...



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ.వి. వేణుగోపాల్, జస్టిస్ కె.లలితలు దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తులకు ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం చిత్రపటం అందజేశారు.

# వసతి గృహంలో చేపట్టిన అధునికరణ పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ అనురాగ్‌జయంత్**



శుక్రవారం గంభీరావుపేట కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల వసతి గృహంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలో చేపట్టిన అదునికరణ పనులను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. 25 లక్షలతో చేపట్టిన పనులను అంబేద్కరన జయంతిలో పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కేజిబివి తనిఖీ చేశారు. విద్యార్థినిల కోసం సిద్దం చేసిన వంటకాలను కల్టెర్ పరిశీలించారు.గదులను,రికార్డులను, పరిసరాలను తనిఖి చేశారు. విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావలని అన్నారు. దమ్మనపేట ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు సన్నదతను పరిశీలించారు. కళాశాలకు అమెరికా మైక్రాన్ ఫౌండేషన్ అందజేసిన కంప్యూటర్‌లతో గత సంవత్సరం కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయగా దాని సద్వినియోగం పై ప్రిన్సిపల్ కు దిశ నిర్ధేశం చేశారు. కళాశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ పల్లె క్రీడా ప్రాంగణంలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చూడాలన్నారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కల సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఆదర్శ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలించారు.కలెక్టర్ ఆదిశగా విష్పష్ట ఆదేశాలను పంచాయితి కార్యదర్శికి ఇవ్వాలని ఎంపిడివోకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

**- రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిశాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59. 76, 118 ప్రబుత్వ జీవోల ప్రకారం చేయాల్సిన క్రమబద్ధీకరణ, పోడు భూములు, తెలంగాణకు హరితహారం, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంటర్, పదవ తరగతి పరీక్షలు, ఐడిఓసిపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్‌లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ప్రిస్క్రిప్షన్ కళద్దాల పంపిణీలో కలెక్టర్లు దృషి సారించాలని సూచించారు. భూ క్రబద్ధీకరణ పట్టాల పంపిణీ మార్చి చివరి




నాటికి పూర్తి చేయాలని తెలిపారు. త్వరతిగతిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల కేటాయింపు పూర్తి చేయాలని చెప్పారు. అగ్ని ప్రమాదాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వైకుంఠ దామాలలో వసతుల కల్పన పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని తదితర విషయాలపై ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధానంగా చర్చించారు.

# ఏసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

మొదటి పేజీ తరువాయి...

రేచపల్లి గ్రామ సర్పంచ్ ఎడమల జయ భర్త లక్ష్మారెడ్డి ఉపాధిహామీ పథకం కింద గ్రామంలోని తుర్కాశ కాలనీలో రూ.5 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం



చేసినారు. నెల రోజుల క్రితం బిల్లుల చెక్కు కోసం పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మిని ఎన్నిసార్లు విన్నవించిన ఆమె నిరాకరించింది.ఇదే విషయంపై అధికారులకు చేరవేసిన ఫలితం లేకపోవడంతో ఈనెల 17వ తారీఖు ఏసిబి డిఎస్పీ భధ్రయ్య కలిసి సమస్యను తెలిపారు.డబ్బుల డిమాండ్ విషయం నిజ నిర్ధారణ చేసుకున్న ఏసిబి డిఎస్పీ భద్రయ్య,ఏసిబి అధికారులతో శుక్రవారం ఉదయం 11.00 గంటల ప్రాంతాన లక్ష్మారెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రూ.10 వేలు పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మికి ఇస్తుండగా ఏసిబి భద్రయ్య ఆకస్మాత్తుగా విజయలక్ష్మి చేతులో పది వేల రూపాయలు స్వాధీనం చేసుకొని కెమికల్ టెస్ట్ నిర్వహించగా పాజిటివ్ రిపోర్ట్ వచ్చినట్లు ఏసిబి డిఎస్పీ భధ్రయ్య తెలిపారు.అక్రమంగా రూపాయలు డిమాండ్ చేయడంతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటంతో అరెస్టుచేసి కరీంనగర్ ఏసిబి స్పెషల్ కోర్టులో హాజరు పరుస్తామని ఏసిబి డిఎస్పీ భద్రయ్య తెలిపారు.ఈ ఏసిబి దాడులలో ఏసిబి ఇన్స్పెక్టర్‌లు తిరుపతి,జాన్‌రెడ్డి,రవీంధర్ ఉన్నారు.ఈ విషయంపై




పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మిని వివరణ అడుగగా సర్పంచ్ భర్త లక్ష్మారెడ్డిని డబ్బులు డిమాండ్ చేయలేదని బలవంతంగా అతను డబ్బులు చేతిలో పెట్టారని ఆమె తెలిపారు.నన్ను కావాలనే చేసారని ఆమె తెలిపారు.

# ప్రజల కళలు నెరవేరుస్తున్న సిఎం కెసిఆర్

- ప్రభుత్వ జీవో 76 అమలు చేయించిన బిఆర్ఎస్
- గోదావరిఖనిలో పేదలకు ఇండ్ల పట్టాలిచ్చిన రామగుండం ఎమ్మెల్యే
- ముఖ్య అతితిగా హాజరై పంపిణీ చేసిన మంత్రి కొప్పుల



గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రజల కళలు ఉద్యమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారం చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పొద్దుపోయాక ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ద్వారా 76 జీవో అమలు చేయించి సింగరేణి నివా సాలకు పట్టాలు ఇప్పించడం శుభ పరిణామమని అన్నారు. సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం రైతు బీమా, రైతు బంధు, 24గంటల ఉచిత కరెంట్ అందిస్తూ రైతును రాజుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. అదేవిధంగా త్వరలో సొంత స్థలం ఉండి ఇళ్లు లేని వారికి గృహలక్ష్మి పేరిట రూ.లక్షలతో సొంత ఇంటిని నిర్మించుకోవడం జరుగుతుందని అన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్ళి కోసం కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పేదింటి కుటుంబానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దన్నగా నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాట్లాడి ప్రత్యేకంగా జీవో 76 పొడగింప చేయడం జరిగిందని చెప్పారు. అనంతరం సుమారుగా 326 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రామగుండం తహశీల్దార్ జావెద్ పాషా, కార్పొరేటర్ బాలరాజ్ కుమార్, నాయకులు రాకేష్, పాతపల్లి ఎల్లయ్య, అడప శ్రీనివాస్ తదితరులున్నారు.

## మానకొండూర్‌లో కాంగ్రెస్‌నిరసన

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ 2019పార్లమెంట్ ఎన్నికల సభలో నరేంద్రమోడీ గురించి చేసిన ఆరోపణల నేపథ్యంలో సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును ఖండిస్తూ టిపిసిసి పిలుపు మేరకు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## హరీస్ సెంటర్‌ను ప్రారంభించిన హెచ్‌ఎంఎస్ నేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



పవిత్ర రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షల విరమణ అనంతరం ముస్లిం సోదరులు తీసుకునే బలవర్ధక ఆహార ప్రత్యేకలతో కూడిన బిస్మిల్లా హరీస్ సెంటర్‌ను హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని ఐడిఎస్‌ఎంటి కాంప్లెక్స్‌లో శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ నాయకులు జక్కుల నారాయణ, తోట వేణు, దావు రమేష్, బండారి రాయలింగు, రాంచంద్రారెడ్డి, సంతోష్, కార్తీక్ తదితరులున్నారు.

## సింగల్ విండో పాలక వర్గం సమీక్ష

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలక వర్గం సమావేశం శుక్రవారం ఆ సంఘం చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సింగల్ విండో పరిధిలో నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సమీక్షలో సంఘం అధ్యక్షులు ఇనగంటి భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు చిందం తిరుపతి, డైరెక్టర్లు వైనాల రాజు, సైన్ల సత్యం, బోగే లింగయ్య, సీఈవో తిమ్మరాజు సంతోష్‌తోపాటు తదితరులున్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు సన్మానం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం దీన్ దయాల్ ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపికైన సదరు గ్రామ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు నంగా సన్మానం చేసి, మెమోంటో, ప్రశంసా పత్రాలను అందజేశారు. మండలంలో 9 గ్రామ పంచాయతీలు 9 విభాగాల్లో 27 పురస్కారాలను అందుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి, ఎఎంసి చైర్మన్ దాసరి రాజలింగు, పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మండల ప్రత్యేకాధికారి రవైఫన్, డీఎల్‌పీవో టి.రాంబాబు, ఎంపిడిఓ విజయ్ కుమార్, తహశీల్దార్ దత్తు ప్రసాద్ ఉన్నారు.

## ఉల్లంపల్లిలో మహాత్మ జ్యోతిబాపులే దంపతుల విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో యువజన సంఘాలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబాపూలే-సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాల దాత సుదగోని శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్ చేతుల మీదుగా విగ్రహాల్ని ఆవిష్కరించి పూల మాలలు వేశారు. అనంతరం సర్పంచ్ చెప్యాల మమత-శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ కూడలిలో జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాల్ని ఏర్పాటుచేయడం సంతోషకరమని, ఏర్పాటు చేయుటలో కృషి చేసిన గ్రామ యువకుడు సుదగోని శ్రీనివాస్‌ను అభినందించి సుదగోని శ్రీనివాస్-మాణస దంపతులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సన్మానించారు. గ్రామంలో జ్యోతిబాపూలే దంపతుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని, మహిళలు చదువుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని వీరిరువురు యావత్ దేశానికి అందించిన సేవలు మరవలేనివని ఎమ్మెల్యే అన్నారు. వారి విగ్రహాలను గ్రామ కూడలీలో ప్రతి రోజు చూడటం వలన మనలో ఒక విధమైన మంచి భావన కలుగుతుందని అన్నారు. ప్రతి మనిషి వారి జీవిత చరిత్రలో తమకంటూ ఓ ప్రత్యేక పేజీ ఉండే విధంగా ఆదర్శంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, ఫ్యాక్స్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిటీసీ రాగుల రమేష్, ఉపసర్పంచ్ పోలోజు వెంకటేశ్వర్లు, రైసస జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, రైసస మండల కన్వీనర్ పెనుకుల తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రామోజు రజిత, డైరెక్టర్ కొత్త కైలాసం, గ్రామపంచాయితీ పాలక వర్గం, పంచాయితీ కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గొల్లన సంతోష్ ఆధ్వర్యంలో వడ్డెర జెండా ఆవిష్కరణ.

మానకొండూర్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని వడ్డెర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం మానకొండూర్ కేంద్రంలో గొల్లన సంతోష్ ఆధ్వర్యంలో వడ్డెర జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, వడ్డెర సంఘం నాయకులు గోళ్లేనా పర్శరాములు, గోళ్లేనా రమేష్, కుంచం సంపత్, గోళ్లేనా రాజు, మొగిలి, శ్రీను, అనిల్, సంపత్, ఓదెలు, కొమురయ్య, రవి, పర్శరాములు, గండికోట వెంకటేష్, సతీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :

గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు అభివృద్ధికి కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యలయంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పంచాయితీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి అవార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులకు, మండల అధికారులు అందిస్తున్న సేవలు పట్ల ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచన శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ఏఈ తిరుపతి, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నిర్మాణాలను ప్రారంభించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కొత్తగా 47లక్షల రూపాయలతో నిర్మించిన మెడికల్ స్టోర్ ఎక్స్ టెన్షన్ బ్లాక్, డిజిటల్ రేడీయో గ్రఫీలను శుక్రవారం జిఎం కల్వల నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఓఐఎ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, డివైసిఎంఓ డాక్టర్ అంబికా, ఫిట్ సెక్రటరీ రత్నమాల, నాయకులు యాదవ రెడ్డి, డాక్టర్లు మద్దిలేటి, అధికారులు వసంత్‌కుమార్, శ్రావణ్ కుమార్, కందగడ్ల శ్రీనివాస్ తదితరుల ఎన్నారు.

## ఆదివరహా స్వామి హుండీ ఆదాయం రూ.8.45లక్షలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని ఆదివరహా స్వామి హుండీ ఆదాయం లెక్కింపు శుక్రవారం జరిగింది. ఇందులో 8,46,807 రూపాయల హుండీ ఆదాయం వచ్చినట్లు ఈవో కాంతా రెడ్డి తెలిపారు. హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ ఇనగంటి ప్రేమలత, దేవాదాయ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణతోపాటు తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ దేవుడైనాడు :ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

**వైద్యసిబ్బంది సేవలు వెలకట్టలేనివి**

**వెల్ది పీహెచ్‌సీకి రూ.1కోటి**

**56లక్షలు నిధులు మంజూరు**

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతి పల్లెలోని ప్రజల అవసరాలను గుర్తించి ప్రజల సంక్షేమం కోసం దేశంలోనే ఇక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల సంక్షేమం ధ్యేయంగా పాటుపడుతున్న కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దేవుడైనాడని రాష్ట్ర సాంస్కృతిక సారథిఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే రసమయికి ఎంపీపీ ముద్దసాని సులోచన, సర్పంచ్‌లు రుద్రవరం లక్ష్మి, తుమ్మల అర్చన, వైద్యసిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి కృషి



చేస్తానని వెల్ది, లక్ష్మీపూర్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర మంత్రి హరీష్‌రావు సహకారంతో రూ.1కోటి 56లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో వైద్యులు సిబ్బంది ప్రజలకు చేసిన సేవలు వెలకట్టలేని సమయంలో వైద్య సిబ్బంది ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించిన వైద్యులను దేవుడితో సమానంగా ప్రజలు పూజించారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వైద్యులు నానా ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్ర వచ్చాక వైద్య సిబ్బందికి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకు భరోసాను కల్పించారని తెలిపారు. 8ఏళ్ల రాష్ట్ర పాలనలో నియోజకవర్గంలోని ప్రతిపల్లె ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. వెల్ది, లక్ష్మీపూర్ గ్రామాలలో అన్ని వర్గాల ప్రజలకు కుల సంఘ భవనాలు, మహిళ సంఘ భవనాలు, గల్లి గల్లికి సీసీ రోడ్డు వెడల్పు కార్యక్రమం ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వేగురుపల్లి నుండి మానకొండూర్ వరకు ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టామని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు అందించనున్నామని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యసేవలను అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అతి తొందరలోనే భవనం నిర్మాణం పనులు పూర్తిచేసుకుని ప్రజలకు అందుబాటులో తీసుకురానున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు తుమ్మల అర్చనభగవాన్‌రెడ్డి, రుద్రవరం లక్ష్మీసాయికుమార్, ఎలగందుల సుదర్శన్, ఉపసర్పంచ్ ఉప్పు పద్మ, సొసైటీ ఉపాధ్యక్షుడు ఎల్ల సతీష్, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు గోపు రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపు మమతశ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్యువేరియా, ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, వైద్యులు బియాబాని, బిఆర్ఎస్ మండల నాయకులు పిట్టల మధు, వీర్ల దిలీప్‌కుమార్, తొంటి అశోక్, రాపాక రంగస్వామి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ యోజన ఉచిత దరఖాస్తు నమోదు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని 31వ వార్డులో వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ యోజన ఉచిత దరఖాస్తు నమోదు కార్యక్రమాన్ని శ్రీదుర్గా దేవాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని బీజేపీ నాయకులు సురభి నవీన్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రధాని మోదీ కంకణం కట్టుకున్నారన్నారు. గతంలో 2018లో ఈ పథకం అమలులోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా కరోన సమయంలో పేదల ఆరోగ్యంతో ఆటలాడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని



అన్ని వార్డుల్లో ఆయుష్మాన్ భారత్ యోజన ఉచిత దరఖాస్తు నమోదు కార్యక్రమాలు చేపడుతున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసం ప్రసాద్, గుండేటి సాయికుమార్, ఎర్యారపు అభిషేక్, రుద్ర విఘ్నేష్, వంశీ, శ్రీకాంత్, శంకర్, రాజశేఖర్, సాయిచంద్, విశ్వేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మా నౌకరీలు మాగ్గావాలే "నిరుద్యోగుల మహాధర్నా"

కోరుట్ల, ప్రభాతవార్త



మా నౌకరీలు మాగ్గావాలే పేర తలపెట్టిన " నిరుద్యోగుల మహాధర్నా" కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జెఎన్.వెంకట్ అన్నారు. కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గం నుండి కేటీఆర్‌ను భర్తరఫ్ చేసి, టీఎస్‌పీఎస్సీ పరీక్షలు రాసిన నిరుద్యోగులకు రూ. లక్ష నష్టపరిహారం చెల్లించాలన్నారు. పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేద్దామని, ఈ ధర్నాకు నిరుద్యోగులు తరలిరావలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గుంటుక సదాశివ్, శీలం వేణుగోపాల్, సుదవేణి మహేష్, మెలుమూరి రాజమురళి, పీసరి నర్సయ్య, దాసరి రాజశేఖర్, చిరుమల్ల దనుంజయ్, బింగి వెంకటేష్, రాజేష్, జ్ఞానేశ్వర్, మహేష్, సాగర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఎల్ఓసీ అందజేత

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన వాసాల రాజం అనే వ్యక్తికి వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ సహకారంతో మంజూరైన రూ. లక్ష 50వేల ఎల్ఓసీ చెక్కును రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వర్దినేని నాగేశ్వర్‌రావు, వైస్‌ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, ఎంపీటీసీలు గోసికంటి లతవేణు, కొండ ఆంజనేయులు, రమేష్, నాయకులు రఫీ, శంకర్, జీవన్‌రెడ్డి, గంగాధర్, శేఖర్, గంగారెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మెన్ సౌజన్య

కథలాపూర్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నిరంజన్‌రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కుందారపు సౌజన్యగంగాధర్, వైస్ చైర్మెన్‌గా సోమ దేవేందర్‌రెడ్డి, డైరెక్టర్లుగా అనుగు ఆదిరెడ్డి, వన్నెల గంగరాజం, రావమదుగు గంగరావు, కల్లూరి రమేష్, బాలె రూపిక, లొద్య నరేష్, లక్క రమేష్, సబ్బని గంగు, షేక్ ముఖ్దుం భాషా, కొత్తపల్లి శ్రీనివాస్, జెళ్ల వేణుగోపాల్, మేడిపల్లి రాజరెడ్డి, దాసిరి గంగాధర్, ఫాక్స్ చైర్మెన్‌గా కంటె నీరజలు నియమితులయ్యారు.

# కోరుట్ల వార్త

# రాహుల్‌గాంధీ అనర్హత వేటును ఖండిస్తున్నాం

కోరుట్ల, ప్రభాతవార్త



భావి భారత ప్రధాని, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వ అనర్హత వేటు వేయడం బీజేపీ ప్రభుత్వ పిరికిపంద చర్యలని, బీజేపీ కుట్రపూరిత రాజకీయం చేస్తుందని టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని, పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వానికి ధీటైన సమాధానాలుఇస్తున్నారన్నా ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం, అందె మారుతి, మ్యాకల నర్సయ్య, తుపాకుల భాజన్న, అమరేందర్, మహిపాల్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



దేశంలోని 26లక్షల మంది అంగన్‌వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28న జాతీయ అంగన్‌వాడీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన ఛలో పార్లమెంట్ ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోయేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు సాయిఈశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని 26లక్షల మంది అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. ఐసీడీఎస్‌ను రెగ్యూలర్ చేయాలని, కనీస వేతనం 24వేలకు పెంచాలన్నారు. ఈ ధర్నాకు పెద్ద సంఖ్యలో అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# గర్భిణీ, బాలింతలకు అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పోషణ పక్వాడలో భాగంగా ఐసీడీఎస్ మెట్‌పల్లి కోరుట్ల అర్బన్-2 ఆధ్వర్యంలో 10, 17, 18, 27, 31, 32వ వార్డుల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు హేమలత, ప్రేమలతలు మాట్లాడుతూ కిశోర బాలికలకు మిలెట్స్, చిరుధాన్యాలపై అవగాహన కల్పించి, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు కవిత, శ్రీదేవి, అరుణదేవి, రజిత, భాగ్యలక్ష్మీ, సంగీత, కళ్యాణి, పావని తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో పల్లెల అభివృద్ధి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని పల్లెలు శరవేగంగా అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచాలయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. శుక్రవారం జాతీయ పంచాయితీ అవార్డులు గెలుచుకున్న గ్రామ పంచాయితీలకు నియోజకవర్గ స్థాయిలో అవార్డులను మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులో ఉన్న కెఎన్ఆర్ గార్డెన్స్‌లో గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ప్రశంసా పత్రాలను అందజేసి శాలువలతో సన్మానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ



స్వచ్ఛభారత్‌లో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని అందులో మన జిల్లాలోని నియోజక వర్గంలోని గ్రామాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. పల్లెల్లో నర్సరీలు, హరితహారం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ఇలా ఎన్నో కార్యక్రమాలు ఉత్తమ అవార్డులు సాధించడానికి తోడ్పడ్డాయని తెలిపారు. గతంలో లేని విధంగా పల్లెలు అభివృద్ధి చెందాయని, దీనికి పురస్కారాలే నిదర్శనమాన్నారు. కొత్త విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు కాల పరిమితి పూర్తవుతున్నందున అధైర్య పడవద్దని సిఎం కెసిఆర్ అందరికి అడగకుండానే వరాలు ఇచ్చే నాయకుడని మీ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తాడని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారు సాయిరెడ్డి, భీమేశ్వరి, సరోజన, జడ్పిటిసి లావణ్య, ఎంపిడివోలు భీమేశొరెడ్డి, ప్రభ, జగదీష్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడి దిష్టి బొమ్మ దహనం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాని న్ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని ఎస్ఆర్ఎస్పి కెనాల్ పై కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి ప్రధాని మోడి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన జీవోను భారతీయ జనతాపార్టీ కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు కొమ్మిరెడ్డి లింగారెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, అల్లూరి మహేంధర్‌రెడ్డి, బెజ్జారపు శ్రీనివాస్, కొంతం రాజం, ఏలేటి మహిపాల్‌రెడ్డి, జెట్టి లక్ష్మణ్, ఇల్లెందుల రాజు, చెన్నూరు శివ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బిజెపి పాలనతో ప్రజస్వామ్యంలో స్వేచ్ఛ లేదు

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కేంద్రంలో బిజెపి పాలనతో ప్రజస్వామ్యంలో స్వేచ్ఛ లేదని మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి ముహేంధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థా నిక విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రతిపక్షాల గొంతూ మొక్కుతూ రాహుల్ గాంధీ ఎల్లవేళాలా ప్రజల సమస్యలపై పోరాడుతూ, కనా ్యకూమారి నుండి కాశ్మీరి వరకు పాదయాత్ర చేసి బడుగు బలహీన వర్గాల పక్షాన రైతుల పక్షాన, పేదల పక్షాన, రైతుల పక్షాన, యువకుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తున్నందుకు పార్లమెంట్ సభలో మోడీ, ఆదానీ, అంబానీల యొక్క సంబంధాల గురించి ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ యొక్క గొంతు నొక్కడానికి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా రాహుల్ గాంధీ యొక్క పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసిందని, ఇది దేశ చరిత్రలోనే బ్లాక్ డేగా ప్రకటిస్తూ ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే తప్ప ప్రజలకు మంచి చేసింది ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగోని క్రాంతి కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని 19వ వార్డులో సూర్యోదయ సూ ్కల్ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ మంద మకందర్, మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్ గౌడ్‌లు శుక్రవారం పరిశీలించారు. కాగా కోరుట్ల వెటర్నిటి కళాశాల నుంచి మెడిపల్లి క్రాసింగ్ వరకు శానిటేషన్, హరితహారం మొక్కలను పరిశీలించారు. రేగుంట నర్సరీలను పరిశీలించి మున్సిపల్ కార్యాలయంలో ఆధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ కంటి వెలుగు జరిగే వార్డులలో మున్సిపల్ సిబ్బంది గాని, ఆర్పిలు గాని ఇంటింటికి వెళ్ళి కంటి వెలుగు జరిగే సెంటర్‌లలో చూయించుకునే విధంగా అవగాహన చేయాలని ఆదేశించారు. కాగా 300 మంది కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజ్‌కుమార్, ఏఈ అరుణ్‌కుమార్, ఇంచార్జి సానిటర్ ఇన్స్‌పెక్టర్ రత్నాక్, ముజిబర్, చిత్రలత, డా.గంగారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్‌లో జరుగనున్న నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయాలని బిజెపి నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు. పేపర్ లీకేజీతో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, వారికి అండగా బిజెపి నిలిచి పోరాటం చేస్తుందని ఆయన చెప్పారు. మా ఉద్యోగాలు మాకు కావాలని నిరుద్యోలుకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని, మంత్రి కెటిఆర్‌ను బర్త్ రఫ్ చేయాలని డిమాండ్‌తో తలపెట్టిన నిరుద్యోగుల ధర్నాను జయప్రదం చేయాలని, ఇందుకు పెద్దపల్లి నియోజక వర్గం నుంచి యువకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిరుద్యోగ మహాధర్నాను విజయవంతం చేయండి

### -బిజెపి మండల ఇంచార్జి నవీన్

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

బిజెపి తలపెట్టిన నిరుద్యోగ మహాధర్నాలో నిరుద్యోగులు యువకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి మండల ఇంచార్జి సురభి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిజెపి మండల ఇంచార్జి నవీన్‌కుమార్, మండలాధ్యక్షుడు రాజ్‌పాల్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్‌లు మాట్లాడుతూ సంలుగా శ్రమిస్తున్న అర్హులైన నిరుద్యోగుల భవిష్యత్‌ను టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకెజితో కాలరాసిన బిఆర్ఎస్ ఆవినీతి ప్రభుత్వకు నిరసనగా ఈ మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని కెబినెట్‌నుండి కెసిఆర్ కొడుకును భర్తరఫ్ చేయాలని, టిఎస్‌పిఎస్‌సి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు రూ.1లక్ష చొప్పున పరిహారం ప్రకటించాలని పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మారు జనార్ధన్‌రెడ్డి, కొనగంటి మహేష్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని 24 గ్రామపంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :



మండలంలోని 24 గ్రామపంచాయతీలకు 2023 జాతీయ పంచాయతీ అవార్డులను ఎల్లారెడ్డిపేట ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపిడివో చిరంజీవి, తహసీల్దార్ జయంత్ కుమార్ కలిసి పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలకు పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ 2023 జాతీయ గ్రామపంచాయతీ అవార్డులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అందజేయడం గొప్ప విషయమన్నారు. ప్రత్యేకంగా జాతీయ గ్రామపంచాయతీ అవార్డులను గౌరవప్రదంగా ఉండేందుకు సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు అందజేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీ అవార్డును ఎంపిటిసి సభ్యురాళ్లు పందిళ్ళ నాగరాణి, ఎలగందుల అనసూయ, పంచాయతీ కార్యదర్శికి ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పీటీసీ చీటి లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కలిసి ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కొండాపురం బాల్‌రెడ్డి, ఎంపివో వజీర్ హైమద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ పార్లమెంట్ సభ్యత్వం రద్దుకు నిరసనగా రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం కమాన్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో నిరసనగా రాస్తారోకో చేపట్టారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం చీకటి రోజుగా గుర్తించాలని పేర్కొన్నారు. దేశ ప్రధాని మోడీ ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, 2019 ఎన్నికల్లో రాహుల్ గాంధీ గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ చిన్న కోట్ వద్ద ప్రధాని మోడీ, నీరవ్ మోడీ, లలిత మోడీ, అంబానీలపై చేసిన, వ్యాఖ్యలపై జిల్లా కోర్టు శిక్ష విధించారని, దీంతో రాహుల్ గాంధీపై కోర్టుకు అప్పీలు చేసుకోగా, అందుకు కోర్టు రాహుల్‌కు నెల రోజుల సమయం ఇచ్చినప్పనటికీ, ప్రధాని మోడీ కక్ష పూరితంగా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం సిగ్గు చేటని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, నూగిళ్ల మల్లయ్య, భూషణవేణ సురేష్, గౌడ్, సాయిరి మహేందర్, సయ్యద్ మస్రత్, కడర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య, మూల ప్రేం సాగర్ రెడ్డి, చిలుకల సతీష్, భూతగడ్డ సంపత్, ఎండి.రఫీక్, చింతల రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్ఐ నాగరాజు

వేములవాడ, ప్రభాతవార్త :



సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ నాగరాజు అన్నారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోవద్దని, మొబైల్ ఫోన్లో ఆటలు ఆడే సందర్భంలో వివిధ రకాల సైట్లలో వస్తువులు అతి తక్కువ ధరకు వసానతయని వచ్చే ప్రకటనలకు ఆకర్షితులై లింకులపై క్లిక్ చేస్తే సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతారన్నారు. ఆపద సమయంలో 100కు డయల్ చేస్తే పోలీసులు అందుబాటులో ఉంటారని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సమాచారం అందించాలని సూచించారు.

జగిత్యాల వార్త

# పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### ఎంపిడివోకు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

గొల్లపల్లి,(ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆదేశాల మేరకు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా సూచనల మేరకు పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు మండల బిజెపి నాయ కులు శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా బరిగెల భూమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నెలల నుండి పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని,ఒక పారిశుద్ధ్య కార్మికుడు ఆర్థిక పరమైన



ఇబ్బందులు ఎదురుకోలేక మన స్థానం చెంది ఇటీవలే ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు విడుదల చేయాలని, చనిపోయిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,డబుల్ బెడ రూం ఇళ్లలో వీరికి ప్రాధాన్యత ఇవ్వా లని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్,గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతుల గంగారాం, మండల కార్యదర్శి సంకటి గంగరాజం,మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు పూట్కూరి సత్య నారాయణరెడ్డి, సీనియర్ నాయ కులు లింగారెడ్డి,గొల్లపల్లి రవి,బైరాం నారాయణ, పట్టణ అధ్యక్షులు నాగరాజు,కొక్కు లక్ష్మణ్, చిలువేరి సత్యం,వనపర్తి రాజేందర్, సతీష్,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సాయి అఖండ నామ సంకీర్తన ప్రారంభం

జగిత్యాల,(ప్రభాతవార్త :



జగిత్యాల కృష్ణానగర్‌లోని స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శుక్రవారం ఉదయం నుండి శ్రీ సాయి అఖండ నామ సంకీర్తన వైభవోపేతంగా వేద పండితులు బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ వైదిక కార్యక్రమంతో ప్రారంభించారు.వారం రోజుల పాటు నిర్విరామంగా సాయి అఖండ నామ సంకీర్తన సాగుతుందని,1008 కలశ స్థాపన జరిగి వారం రోజుల పాటు నిత్య పూజలు అందుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.శ్రీ రామనవమి మరుసటి రోజున బాబాకు 1008 కలశాల గంగాజలం,షోడశ ఫలరసాభిషేకం కలదని భక్తులు అధిక సంఖ్యలో బాబానామ సంకీర్తనలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ డా.సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పి రత్నపురం ప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ధర్మకర్తలు నాగుల కిషన్‌గౌడ్,ఎలుగందుల సత్యనారాయణ,మార కైలాసం,అయిల్నేని రాంకిషన్‌రావు,కళాశ్రీ గుండేటి రాజు,తవుటు రవి,కంచి కిషన్,పూజారులు వేణు మాధవ చార్య,సంజయ్,వంజాల తిరుపతిగౌడ్,తదితరులు హాజరయ్యారు.

## మెడికల్ రియంబర్స్‌మెంట్ పథకం గడువు పొడిగింపు

జగిత్యాల,(ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు మెడికల్ రియంబర్స్ మెంట్ కాలపరిమితి ఈ ఏడాది మార్చి 31కి ముగుస్తున్నందున అట్టి గడువును మరో సంవత్సరం 2024 మార్చి 31 వరకు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం జివో ఎమ్మెస్ నెంబర్.37 తేది.2023 మార్చి 23 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్స్,జర్నలిస్టుల నగదు రహిత వైద్య చికిత్సల కోసం వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు జిల్లా ఎమ్మెల్యేలు డా.సంజయ్‌కుమార్,కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావును కోరిన సందర్భంగా హరి అశోక్‌కుమార్ తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## మండల స్థాయిలో సర్పంచులకు అవార్డు ప్రదానం

రామగిరి, మార్చి23, (ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాలు 9కేటగిరిల్లో జాతీయ స్థాయిలో ఎంపిక అయ్యాయి ఈక్రమంలో శుక్రవారం మండల పంచాయితీ అధికారి కాటం భాస్కర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచులకు అవార్డులను ప్రదానం చేసి, శాలువాలతో సత్కారించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అయితే మండలంలోని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ ఉత్తమ ఆరోగ్య గ్రామంగా, ముస్యాల సర్పంచ్ రామగిరి లావణ్యకు ఉత్తమ గ్రామ అభివృద్ధిగా, రత్నాపూరన సర్పంచ్ పల్లె ప్రతిమ క్లీనన అండ్ గ్రీన్ గ్రామంగా, నాగేపల్లి గ్రామా సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్ ఉత్తమ ఆరోగ్య గ్రామంగా, నవాబ్‌పేట్, సుందిళ్ల గ్రామాల సర్పంచులు గాజుల ప్రశాంతి, దాసరి లక్ష్మీలు ఉత్తమ ఆరోగ్య గ్రామంగా, అదే విధంగా ఆదివారంపేట్, జల్లారం, బేగంపేట్ ఆయా గ్రామాల సర్పంచులు వివిధ విభాగాల్లో ఒక్కొక్కటిపై అవార్డులను ఎంపిపి ఆరెల్లి దేవక్క చేతుల మీదుగా అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు, జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపిపి శ్రీదేవి, ఎంపిడీఓ రమేష్, ఆయా గ్రామాల కార్యదర్శులు పరాశురాంగౌడ్, అల్లి రామ్మోహన్, శ్రీనివాస్, శ్యాంప్రసాద్, తదితరులున్నారు.

## ధర్మపురి నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ అధ్యక్షులుగా సత్యనారాయణ

ఎండపల్లి,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం పెద్దమ్మ గుడి ఆవరణలో ధర్మపురి నియోజకవర్గ దివ్యాంగుల కమిటీని ఆ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు తాండ్ర రాజయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ దివ్యాంగుల కమిటీ అధ్యక్షుడిగా బండి సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి శ్రీధర్,జక్కుల మల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల లక్ష్మణ్,సహాయ కార్యదర్శులు మేడి చల్లాల శ్రీనివాస్,దేవి,నాగేంధర్,కోశాధికారి అనంతుల శేఖర్,ప్రచార కార్యదర్శి ఉప్పులాంచ శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా గ్యానేని కొమురయ్య,ఎనగంటి గంగయ్య,వడగొండ సురేష్,రెడపాక రాజేంధర్,వర్షవెల్లి సత్తయ్య,ఎంబడి సతీష్,గొరిశెట్టి చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారికి ఎండపల్లి ఎంపిటిసి మహ్మద్ బషీర్ అన్నదానం చేసి ఆయన ఉదారతను చాటారు.

## స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా ఉండాలి

రామగిరి,మార్చి24,(ప్రభాతవార్త



స్వయం ఉపాధిని పెంపొందించుకుంటూ తమ కుటుంబానికి అండగా ఉండాలని ఆర్జీ3 సేవాసమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా సేవాసమితి ఆధ్వర్యంలో రత్నాపూర్ రైతు వేదికలో నిర్వహిస్తున్న కుట్ట మీషన్ కేంద్రాని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో కుట్ట, మగ్గం ఆల్బమ్స్‌లల్లో శిక్షణ పొందుతున్న మహిళలు శిక్షణను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా శిక్షణను పెంపొందించుకుంటూ తమతమ కుటుంబాలకు ఆర్థిక పోషణకు అండగా ఉండాలని ఆంకాక్షించారు. అనంతరం వారు తయారు చేసిన వివిధ రకాల డ్రెస్‌లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో గ్రామా సర్పంచ్ పల్లె ప్రతిమ, ఏరియా అధికార ప్రతినిధి విలాస్ శ్రీనివాస్ పొద్దారు, డివైపిఎం కావూరి మారుతి, కార్యదర్శి పెండ్లి రమ్య, ఆర్జీ3 ఏరియా కో ఆర్డినేటర్ రాంశెట్టి లక్ష్మణ్, శిక్షకురాలు పద్మ, ఎండి ఆస్మా, శిక్షణ తీసుకుంటున్నా మహిళలున్నారు.

## కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి,(ప్రభాతవార్త :



ఎండపల్లి మండలం చర్లపెల్లి గ్రామంలో మాల కుల సంఘ భవనం బ్యాలెన్స్ వర్క్‌కు రూ.5 లక్షలు నిధుల ప్రొసిడెంగ్ పత్రాన్ని సంఘ సభ్యులకు అందించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.

## పవిత్ర రంజాన్ మాసంలో వార్డులలో ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తాం

### మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా పట్టణంలోని అన్ని మసీద్‌లకు బీన్స్,బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని,రంజాన్ పర్వదిన ఏర్పాట్లకు చర్యలు చేపట్టామని,రంజాన్ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట మున్సిపల్ కమిషనర్ బి.నరేష్,డీఈ రాజేశ్వర్,కౌన్సిలర్లు,నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## సింగిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ యూత్ కమిటీ

రామగిరి,మార్చి24,(ప్రభాతవార్త

మండలంలోని సింగిరెడ్డిపల్లిలో కాంగ్రెస్ యూత్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని సింగిరెడ్డిపల్లి గ్రామంలంలో కాంగ్రెస్ పార్టీలోని యువత జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొప్పుల గణపతి, మండల యూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈక్రమంలో గ్రామంలోని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామా శాఖ అధ్యక్షునిగా కోనేటి సత్యనారాయణ, అదే విధంగా ఉపాధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను, కోశాధికారులను, సహాయ కార్యదర్శులను, ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో తదితరులు యువ నాయకులున్నారు.

# రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం

-వరి పంటకు మద్దతు ధర కల్పిస్తాం

-గతంలో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఏది

-రూ.500 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తాం

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

కోనరావుపేట,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జుడో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గత నాలుగేళ్లుగా వడగండ్ల వానకు పరిహారం అందించనీ సీఎం కేసీఆర్, ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు నష్టపరిహారం ఇస్తామనడం హాస్యస్పం దంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇంటింటికి రూ.500 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. అదేవిధంగా రైతులు పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర రూ.2500లు క్వింటాల్ చెల్లిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమైందని, కాంగ్రెస్‌పార్టీ మాత్రంలో పాలనలో ప్రజలతో ఉంటామన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారని,రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో తమ పార్టీకి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేళ్లుగా పూరి గుడిసే నివాసం ఉంటున్న అల్లె బుచ్చవ్వ దయనీయ స్థితి చూసి, వెంటనే ప్రభుత్వం డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం



ఇంటింటా తిరిగి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్‌రెడ్డి, నాయకులు గోపాల్,తాళ్లపల్లి ప్రభాకర్, భాస్కర్‌రావు, ఎల్లయ్య,మ్యాకల స్వామి, నాగభూషణం, రవీంద్‌రెడ్డి,శోభన్,హరీష్, మల్లయ్య, చంద్రయ్య, నర్సయ్య,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సారూ కారు.. బిల్లు ఇంకో కారుకు..


-ఇండికా కారుకు బిల్లు

-ఎంపీడీవో వాడేది ఎర్టిగా కారు

-సమాచారం హక్కు చట్టం కింద ధరఖాస్తు

కోనరావుపేట,ప్రభాతవార్త





సామాన్యుడి చేతిలో ఆయుధంగా సమాచార హక్కు చట్టం తయారైంది. ఎంతటి వారైనా అవినీతికి పాల్పడిన ఒక్క సమాచార హక్కు ద్వారా దరఖాస్తు చేసుకుంటే చాలు, అధికారులు చేసే అవినీతి బట్ట బయలు అవుతుంది. అందులో భాగంగా ఎంపీడీవో వినియోగిస్తున్న సొంత కారుకు బిల్లు ఎలా పొందుతున్నాడనే సమాచారం హక్కు చట్టం ద్వారా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన గుండ తిరుపతి గౌడ్ దరఖాస్తు చేసుకున్నాడు. అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు కోనరావుపేట మండల



ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ వాడుతున్న వినియోగిస్తున్న కారు టాటా ఇండికాకు నెల నెల బిల్లు తీసుకుంటున్నాడు. కానీ తాను వినియోగిస్తున్న కారు మాత్రం మారుతి సూజికి ఎర్టిగా కారు. హుజురాబాద్‌కు చెందిన కొత్తూరి ఆశీర్వదాం పేరు మీద ఉన్న టాటా ఇండికా క్యాబ్ ఏపీ 15 టీవీ 2897 నెంబర్ గల కారును వాడుతున్నట్లు ఉన్నతాధికారులకు చూపించాడు. దీని పేరు మీదనే ప్రతి నెల జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా బిల్లులు తీసుకుంటున్నాడు. కానీ ఎంపీడీవో మాత్రం తన సొంత వాహనం మారుతి సూజుకి ఎర్టిగా టీఎస్ 02 ఎఫ్‌జీ 0320 నెంబర్ గల కారును మాత్రమే వినియోగస్తున్నాడు. గత రెండేళ్లుగా ఈ విధంగా



కారును వినియోగిస్తున్నాడు. కారు వాడేది ఒకటి, బిల్లు పొందేది మాత్రం ఇంకో కారుది. మండలంలో ఎవరూ తప్పు చేయకుండా అధికారుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారే, ఈ విధంగా మరో కారు మీద బిల్లు పొందడం ఎంత వరకు కరెక్ట్ అని సమాచార హక్కు ద్వారా ధరఖాస్తు చేసుకున్న వ్యక్తి గుండ తిరుపతిగౌడ్ ప్రశ్నిస్తున్నాడు. అందరికి ఆదర్శంగా ఉండి మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాల్సిన అధికారే, ఇలాంటి తప్పులకు పాల్పడడం సరియైనా పద్ధతి కాదని, దీని పై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలిని తిరుపతిగౌడ్ కోరాడు.

# తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శం

-జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తు న్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాల యంలో దిన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కార్ మండల స్థాయి, జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెలన్నీ పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పల్లెల రూపు రేఖలు మారాయన్నారు. పల్లెల్లో డంపింగ్ యార్డ్, వైకుంతదామం,క్రీడా ప్రాంగాణాలు, పల్లె ప్రకృతిల తో గ్రామాలన్నీ అభివృద్ధి బాటలో ఉన్నాయన్నారు. అనంతరం అవార్డులు వచ్చిన తొమ్మిది గ్రామపంచాయతీలకు ప్రశంసా పత్రంతో పాటు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్,తహసీల్దార్ నరేందర్,ఎంపీడీవో రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలి

మంథని - ప్రభాతవార్త



రాబోయే రోజుల్లో వచ్చే పండుగలను హిందుముస్లింలు శాంతియుత వాతావర్ణంలో జరుపుకోవాలని మంథని ఎసై వెంకటేశ్వర్ కోరారు. శుక్రవారం మంథని పోలీసుస్టేషన్‌లో ఆయన పీస్‌కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెలరోజుల్లో రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయతి పండుగలు ఉన్నాయని వీటిని హిందూ, ముస్లింలు సోదర భావంతో శాంతియుత వాతావర్ణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎవరి మతాచారం ప్రకారం వారు భగవంతున్ని ఆరాదించాలన్నారు. మందిరాల వద్ద, మసీదుల వద్ద సిసి కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎలాంటి అవసరమైన పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో గౌతమేశ్వర దేవాలయం చైర్మన్ రాజమౌళిగౌడ్, మహాలక్ష్మి దేవాలయం నిర్వాహకులు మార్పాక రమేశ్, మున్సిపల్ కోఅప్షన్ సభ్యుడు యాకూబ్, మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# క్షయ వ్యాది నిర్మూలనకు అందరూ పాటుపడాలి

-జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




క్షయ వ్యాది నిర్మూలనకు అందరూ పాటుపడాలని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.అంతర్జాతీయ క్షయ వ్యాది నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో క్షయ వ్యాది నిర్మూలన అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం ప్రధాన అసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు.అనంతరం జడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాది నిర్మూలన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.రెండు వారాలకు మించి వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స అందించడం జరుగుతుందన్నారు.జిల్లాలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సిబి నాట్ యంత్రాన్ని, వేములవాడ, ఎల్లరెడ్డి పేట ఆసుపత్రి, రెండు టోరన్ట్ వంటి అదునాతన యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 మైక్రో స్కాప్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరికైన వ్యాధి లక్షాణాలు ఉన్నాట్లు అనిపిస్తే వెంటనే ఆసుపత్రి వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా వైద్యాధికారి సుమాన్ మోహన్,ఆసుపత్రి సూపరిండెంట్ మురళిదర్,డాక్టర్లు, అశాలు ఎన్‌ఎంలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో చదవడం,రాయడం నైపుణ్యాన్ని పెంపొందించాలి

-తొలిమెట్టు నోడల్ అధికారి శారద

కోనరావుపేట,ప్రభాతవార్త



విద్యార్థుల్లో చదవడం,రాయడంలో నైపుణ్యాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తొలిమెట్టు నోడల్ అధికారి శారద అన్నారు.శుక్రవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి క్లస్టర్ పరిధిలోని కొండాపూర్,నిమ్మపల్లి,మరిమడ్ల ప్రాథమిక పాఠశాలలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదివే సమయంలోనే పూర్తి స్థాయిలో చదవడం,రాయడంలో పూర్తి స్థాయి నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడే, మిగితా తరగతుల్లో ఉన్నత స్థాయిలో రాణించగలరని అన్నారు. ప్రభుత్వం తొలిమెట్టు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందనీ, దాని ద్వారా చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో పాటు చదువులో మెరుగ్గా రాణించేలా చూడాలన్నారు. ఆమె హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు సత్తురవీందర్, జంగిటిరాజులు ఉన్నారు.

# అధికారులపై మండిపడ్డ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాలినడకన ఇంటింటికి వెళ్ళి కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి గ్రామ ప్రజలు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా ఒకటవ వార్డులోని పోచమ్మ తల్లిగుడి వీధిలో ఉన్న మురికి కాలువను గ్రామ పంచాయతీ అధికారులు చాలా రోజుల నుండి శుభ్రం చేయడం లేదని, మురికి కాలువలు కంపు కొడుతున్నాయని, గ్రామంలోని మాల కాలనీలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, గ్రామంలోని మరికొన్ని చోట్ల మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన అధికారులపై మండిపడ్డారు. వెంటనే జమ్మికుంట ఎంపిడివో కల్పనకు మిషన్ భగీరథ డీఈ, ఏఈ లకు ఫోన్ చేసి వెంటనే మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందించాలని లేని యెడల అధికారులపై చర్యలు తప్పవని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులు పూర్తి చేస్తామని వారు ప్రభుత్వ విప్,



ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి కి హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు తీర్చడానికి మీ వద్దకు వచ్చానని ప్రజలకు హామీ ఇచ్చారు. వెంటనే పనులు ప్రారంభించాలని మళ్ళీనేనే వచ్చి నల్లాలు ఓపెన్ చేసి ప్రజలకు నీరు అందిస్తానని ఆయన తెలిపారు.

# పల్లెల రూపు మార్చిన ప్రభుత్వం

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
### - సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే చందర్



**పాలకుర్తి, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక గ్రామాల రూపులు మారాయని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కనీసం తాగడానికి నీరు గానీ, విద్యుత్ గానీ, రోడ్డు గానీ సరైన రీతిలో ఉండేవి కాదని, బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక లక్షల రూపాయల నిధులను గ్రామాలకు వెచ్చించి ప్రతి గ్రామ పంచాయతీని మెడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ధితున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గ్రామాల్లో అన్ని మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చాయని, గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇచ్చే స్థితిలో ఉండేది కాదని, ఇప్పుడు అలాంటి పరిస్థితి కనుచూపు మేరలో కానరావడం లేదని అన్నారు. ఉత్తమ సేవలందించి ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లను ఆయన అభినందించారు. ఇందుకోసం శ్రమించిన పంచాయతీ కార్యదర్శులను కూడా ఆయన అభినందించారు. అనంతరం ఆయన సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, ఎంపివో షబ్బీర్ ఫాషా, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, వేంనూర్ సర్పంచ్ కోల లత, బసంతనగర్ సర్పంచ్ వేణుగోపాల్ రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెత్తుల శ్రీనివాస్, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులున్నారు.

# రాష్ట్ర సంక్షేమ పథకాలు గడపగడపకు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - రాష్ట్ర మెడికల్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర మెడికల్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆ దిశగా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. మండల కేంద్రంలోని స్వరూప గార్డెన్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో వారు మాట్లాడారు. సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని అన్నారు. ఈ సంక్షేమ పథకాలను గల్లీ నుంచి జిల్లా దాకా ప్రతీ కార్యకర్త గడపగడపకు కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి తెలిసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపనకు కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ చిరుమల్ల రాకేష్, ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్‌లు దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు ఇనుగాల అనంత రెడ్డి, కన్వీనర్ మేకల లక్ష్మణ్, బిఆర్ఎస్ వి మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కొయ్యడ విక్రం, నర్సింగ్, ధర్మపురి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోల్ ఇండియాను జాతీయ పరం చేసిన ఘనత ఇందిరాగాంధీదే

### - సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడేది కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీనే
### - ఐఎన్‌టీయూసీని ఆదరించి గెలిపించడండి సంస్థను కాపాడుతాం జనక్

**రామగిరి,మార్చి24,ప్రభాతవార్త:** ఆనాడు ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కోల్ ఇండియాలో జాతీయ పరం చేసిన ఘనత కేవలం నాటి ఇందిరాగాంధీకే దక్కుతుందని కాంగ్రేస్ అనుబంధంగా ఉన్న ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. అదే విధంగా నేడు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాల కుట్రలు, పణ్ణిగాలతో సింగరేణి సంస్థ ప్రైవేట్ పరం కాకుండా కాపాడేది కూడా మళ్ళీ కాంగ్రేస్ అనుబంధంగా కొనసాగుతున్న ఐఎన్‌టీయూసీతోనే సాధ్యమైందని సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. వివరాల్లోకి వేళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజేక్టు ఆవరణలో యూనియన్ నాయకులు, కార్మికులతో కలసి గేట్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భాంగా ఆయన మాట్లాడారు. నాడు కేంద్రంలోని కోల్ ఇండియాను ప్రైవేట్ నుంచి జాతీయ స్థాయి పరం చేసి కోల్ ఇండియా అభివృద్ధికి నిరంతరంగా నాటి ఇందిరాగాంధీ కృషి చేశారని దాంతోనే కోల్ ఇండియా ప్రస్తుతం ఈస్థాయిలో ఉన్నదన్నారు. అదే విధంగా ప్రసుత్తం సింగరేణిని అప్పుల పాలు చేస్తున్న కేంద్రా, రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రైవేట్ పరం చేయాడానికి కుట్రలు, కుత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. అదే వింధంగా శ్రీరాంపూర్‌లో కొత్త బావులు తేస్తామని అందులో 20వేల ఉద్యోగాల హామీ అటకేక్కిందన్నారు. అదే విధంగా ఆ బావులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి కార్మికులకు కుందించారన్నారు. అలాగే సింగరేణిలో రోజురోజుకు రాజకీయ జోక్యం పెరుతుందని, దీంతో అక్రమాలకు పాల్పాడుతున్నా కొందరు అధికారులను ఏం చేయాలేక కార్మికులను, క్రింది స్థాయి అధికారులను యాజమాన్యం బలి చేస్తుందన్నారు. గెలిచిన గుర్తింపు సంఘం కేవలం వారి పైదవీలకు మాత్రమే పరిమితమైతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం కాకుండా, అందులో ఉన్న కార్మికులు రోడ్డుపై పడకుండా కాపాడాలంటే



కేవలం ఒక కాంగ్రేస్ పార్టీకి అనంబంధంగా కొనసాగుతున్న ఐఎన్‌టీయూసీతోనే సాధ్యమైందన్నారు. అదే విధంగా కార్మికుల సొంతింటి కల సాధ్యమైందన్నారు. దీనిని కార్మికులందరూ గమనించి గుర్తింపు సంఘంగా గెలపించి వచ్చే గుర్తింపు ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు. ఆనంతరం వివిధ కార్మికుల సమస్యలను విన్నతి పత్రంలో వివరించి గని అధికారులకు అందజేశారు. అలాగే ఈక్యాక్రమంలో అనంతరం సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవన్ యూనియన్ నాయకులతో కలిసి ఏరియాలోని సమస్యలపై చర్చించిన ఆయన ఏరియాలోని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్యం వేంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహరెడ్డి, ధర్మపురి, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జీ వికాస్, సెంట్రల్ కల్చర్ ఇంచార్జీ చంద్రు మల్లయ్య, ఏఎల్‌పి ఫిట్ సెక్రటరీ మందల కొమురయ్య, ఓసిపి2 ఫిట్ సెక్రటరీలు ఉయ్యాల కుమార్‌స్వామి గౌడ్, వెంకటస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు సమ్మయ్య, రాజయ్య, ఓదెలు, అసింస్టెంట్ కార్యదర్శి శ్రావణ్, ఎండీ జుబేర్, హరికృష్ణ, కిషన్ నాయక్, తదితరులున్నారు.

# హరిపురంలో స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం హరిపురం గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్‌పై అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. జిల్లా ఎపిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ స్వచ్ఛ భారత్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ మిషన్ రెండవ రోజు అవగాహన కార్యక్రమం సందర్భంగా హరిపురం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, ప్రజలందరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రవీణ్ రెడ్డి, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్స్ రాఘవులు, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ బైరి వేణు మాదవ్, ఎపిఓ దయామణి, ఎపిఎం పద్మ, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, సిరికొండ బక్కారావు, నెత్తెట్ల మహేందర్, మేడగోన సతీష్ కుమార్, తుంగాని సమ్మయ్య యాదవ్, గాదం స్రవంతి శ్రీనివాస్, శారదా సదానందం, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, పలు శాఖల అధికారులున్నారు.

# ఉత్తమ సేవలందించిన సర్పంచ్‌లకు సన్మానం

### - ప్రశంసా పత్రాల అందజేత



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, ఓడేడు, అడవీ శ్రీరాంపూర్ గ్రామాల సర్పంచ్‌లు 2021-22 సంవత్సరంకు గాను ధీన్ దయాల్ ఉపాధ్యాయపంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులు అందుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. శుక్రవారం స్వచ్ఛ భారత్ మిషన్‌పై మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్, ఓడేడు సర్పంచ్ సిరికొండ బక్కారావుకు, అడవీ శ్రీరాంపూర్ సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్‌ను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. పారిశుద్ధ్యంలో ఉత్తమ సేవలందించినందుకు గాను ఈ ప్రశంసా పత్రాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుద్ధార్థి నరేష్, బిల్ కలెక్టర్ మనోజ్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్ యాదవ్ తదితరులున్నారు.

# బాలబాలికల ఆరోగ్యానికి చిరుధాన్యాలు

### - జిల్లా సంక్షేమాధికారి సబిత

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** బాలబాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు చిరు ధాన్యాలు తప్పక తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిణి కె.సబిత కుమారి సూచించారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని స్థానిక షెడ్యూల్ కులాల కళాశాల వసతి గృహంలోని విద్యార్థులకు తృణధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి సబిత విద్యార్థులతో మాట్లాడుతూ చిరుధాన్యాల అవశ్యకత, వాటి ఉపయోగం గురించి వివరించారు. రక్తహీనతతో బాధపడుతున్న కిశోర బాలికలు ప్రతిరోజూ 5 రకాల ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, బాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, కొర్రలు వంటివి ఆహారంలో భాగంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉమారాణి, అడ్వకేట్ హేమలత, సఖి కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, ప్రమీల, హాస్టల్ వార్డెన్ ఫర్వీన్ పాల్గొన్నారు.



# ఆడబిడ్డలకు అండగా సిఎం కేసీఆర్

**- ఇంటింటికి వెళ్ళి కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**







జమ్మికుంట, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ఆడబిడ్డలకు అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని మాచనపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి లబ్ధిదారులను శాలువాతో సన్మానించి చెక్కులను అందజేశారు. మాచనపల్లిలో 8 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, మడిపల్లిలో 9 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను, ఒకరికి సిఎంఆర్ఎఫ్ చెక్కును, అంకుషాపూర్ గ్రామంలో ఒకరికి కళ్యాణ లక్ష్మి చెక్కును, మరోకరికి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు గాను రూ. 18 లక్షల 2 వేల 88 కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు కౌశిక్ రెడ్డి కి గంగారపు భాగ్య లక్ష్మి అనే మహిళా వీర తిలకం దిద్ది కుడుకలు పెట్టి శాలువా కప్పి సన్మానించారు. మీకు అండగా మేముంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి లబ్ధిదారులను అమ్మ, అక్క, చెల్లె అంటూ అప్యాయంగా పలకరించి మన సిఎం కేసీఆర్ మన ఇంటికి వచ్చి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇచ్చి రమ్మని నన్ను పంపించారని తెలుపగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు సంతోషించి సిఎం కేసీఆర్ మాకు పెద్దన్న అని, మీరు చిన్నన్న అని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఊరిలోని ప్రజల బాగోగులు తెలుసుకుంటూ ప్రజల సమస్యలను నేరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామాలలో తిరుగుతూ కనబడిన ముసలి వారితో తాత నీకు పింఛన్ వస్తుందా అమ్మ మీకు పింఛన్ వస్తుందా అని ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అంటూ అప్యాయంగా పలకరించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు అండగా ఉంటూ ఎకరానికి 10వేలు అందజేయడం జరుగుతుందని, దేశ చరిత్రలోనే ఎక్కడ లేని విధంగా సిఎం కేసీఆర్ రైతులను ఆదుకోవడం జరుగుతుందని కొనియాడారు. గ్రామాల్లో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు రాగా వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గతవారం రోజులుగా మడిపల్లిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి వైద్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కంటి వెలుగు లబ్ధిదారులకు కళ్ళద్దాలు అందజేశారు. ప్రజలకు చేసే సేవలో ఉన్న ఆనందం మరోకటి లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, గ్రామ సర్పంచ్ సర్పంచులు బొజ్జం కల్పన, మూగల వరదరాములు, కడిపికొండ రాజిరెడ్డి, మడిపల్లి ఉప సర్పంచ్ పోషిణి సత్యనారాయణ, మాచినపల్లి ఎంపిటిసి పోల్నాని రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచులు పర్లపల్లి రమేష్, కనవేన రాజమల్లు, బిఆర్ఎస్ నాయకులు నేరేళ్ళ శ్రీనివాస్ గౌడ్, వొల్లాల శ్రీనివాస్, కాయిత లింగారెడ్డి, సురేష్, నాగరాజు, కుమారస్వామి, శ్రీధర్, శ్రీనివాస్, కొండా రెడ్డి, తిరుపతి రెడ్డి, సాంబశివ రెడ్డి, ఐలయ్య, బాపూరావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై కుట్ర చేస్తున్న బిజెపి

**- నరేంద్ర మోడీ నియంతృత్వ విధానాన్ని అంతం చేయాలని చూస్తున్న ప్రజలు**
**- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** 2019 ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీని ఉద్దేశ్యించి రాహుల్ గాంధీ చేసిన ఆరోపణల నేపథ్యంలో గురువారం సూరత్ హై కోర్టు రాహుల్ గాంధీకి విధించిన రెండేళ్ల జైలు శిక్ష తీర్పును ఖండిస్తూ పిసిసి పిలుపు మేరకు శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మౌన దీక్ష నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై సూరత్ కోర్టు తీర్పు ఇచ్చిన రోజు ఒక చీకటి దినంగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడో 2019 ఎన్నికల ప్రచారంలో అన్న మాటను తప్పుపడుతూ వేసిన కేసును వాయిదా వేస్తూ చట్ట సభకు అర్హత లేని విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో, రాహుల్ గాంధీ భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా శిక్ష విధించి బిజెపి పార్టీ చేసిన కుట్ర నిన్న బహిర్గతమైందన్నారు. దీనిని దేశ ప్రజలు గుర్తించాలని, అందుకే తాము మహాత్మాగాంధీ సాక్షిగా ఈ మౌన దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ దేశంలో నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మేనేని రోహిత్ రావు, దన్ను సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ముక్క భాస్కర్, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, బొబ్బిలి విక్టర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం

# రూ. 49.51 లక్షలు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గల హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. 22 రోజులకు గాను నగదు ఆదాయం రూ. 49 లక్షల 51,220 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. ఇందులో మిశ్రమ బంగారం 40 గ్రాములు, మిశ్రమ వెండి రెండు కిలోల 600 గ్రాములు, 44 విదేశీ కరెన్సీలను భక్తులు కానుకల రూపంలో హుండీలో వేయగా వాటిని లెక్కించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేష్, ట్రస్ట్ ఛైర్మన్ మారుతి, సహాయ ఈవో బుద్ది శ్రీనివాస్, సూపర్వైజర్ జెమిని శ్రీనివాస్, సునీల్‌తో పాటు దేవాదాయ శాఖ, సహాయ కమిషనర్ తరపున రవి శంకర్ పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ అవార్డులను ప్రధానం చేసిన ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలంలో ఎంపికైన 13 గ్రామపంచాయతీలకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్ జాతీయ పంచాయతీ అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జాతీయ అవార్డులకు ఎంపికైనా ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిటిసిలు, మండల పరిషత్ అధికారులను కూడా ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టుపల్లి సుదర్శన్, మార్కెట్ కమిటి ఛైర్మన్ కోరం నరేందర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, వెంకటేశం, ఎంపిఓ వాసవి పాల్గొన్నారు.



# జాతీయ సేవా పథకం శిభిరం ముగింపు







**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామంలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వారం రోజుల శీతాకాల శిబిరంలో శుక్రవారం చివరి రోజు వాలంటీర్లు పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, హరితహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ శిబిరం ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాచమల్ల మధు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి శిబిరాన్ని సందర్శించి గత వారం రోజులగా జరిగిన కార్యక్రమాలను పరిశీలించి వాలంటీర్ల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మధు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వారం రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రజలను చైతన్యపర్చడానికి, వారిలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించడానికి అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి మౌళిక అవసరాలనై మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సమస్య, బడి మానేసిన పిల్లలపై, పల్స్ పోలియో, ఎయిడ్స్, ఇంకుడు గుంతలు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన నాగుల మల్యాల సర్పంచ్ నాయిని ప్రసాద్ హాజరై ఆడపిల్లలు మంచి క్రమశిక్షణతో ఉన్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల అధ్యాపకురాలు ఎం.సరళాదేవి, వార్డు సభ్యులు అనిల్, కళాశాల ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ జి.చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎ.సుమలత, రజిత, ఎన్.ఐలయ్య, గ్రామ ప్రజలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయతీలకు పురస్కారాలు

చందుర్తి, ప్రభాతవార్త : దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులను చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామస్థాయి సిబ్బందిని సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో 19 గ్రామాలకు ఆయా విభాగాలలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత స్థానిక సంస్థలతో పాటు గ్రామపంచాయతీలను మౌళిక వసతుల ఏర్పాటులో ప్రభుత్వం పూర్తి సహకారం అందించడం జరిగిందని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారి ప్రతి గ్రామానికి స్వచ్ఛత కోసం ట్రాక్టర్లు, మల్టీపర్పస్ వర్కర్లు, వైద్యం కోసం ఆశా కార్యకర్తలు, మహిళా సాధికారత, మెరుగైన విద్య కోసం మన ఊరు మన బడి ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చేరవేయడంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, ఎంపిడివో రవీందర్, ఎంపివో ప్రదీప్, ఐకెపి ఎపిఎం రజిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ, ఎపివో రాజయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, సీఏలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ముందు నల్ల కండువాలతో కాంగ్రెస్ నిరసన



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నల్ల కండువాలతో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ సభలో అవినీతి అక్రమాలపై ప్రధానంగా అదాని వ్యవహారంలో 2014 సంవత్సరంలో ప్రపంచ సంపన్నుల జాబితాలో 602వ స్థానంలో ఉన్న అదానికి ఇటీవల ప్రపంచ సంపన్నుల జాబితాలో 2వ స్థానంలోకి ఎలా వచ్చాడు దానికి కేంద్ర ప్రభుత్వం అండదండలు ఉన్నాయని, జాయింట్ పార్లమెంట్ కమిటీని వేయాలని రాహుల్ గాంధీతో పాటు 16 పార్టీలు కోరినప్పటికీ జాయింట్ పార్లమెంట్ కమిటీని వేయకుండా పార్లమెంట్‌లో ప్రశ్నించే రాహుల్‌గాంధీని పార్లమెంట్ సభ్యత్వం నుండి తొలగించడం రాహుల్ గాంధీ పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న భయమేనని పేర్కొన్నారు. కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ జరిపిన పాదయాత్ర విజయవంతం అవడాన్ని చూసి ప్రజా స్పందన చూసి దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్న సందర్భంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గుండెల్లో వణుకు పుట్టి లోక్ సభలో తరచూ గట్టిగా ప్రజా సమస్యలపై అవినీతి అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీని ఎంపీ పదవి నుండి రద్దు చేయడం సహేతుకం కాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాక్షేత్రంలో కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, ఎదురుగట్ల సర్పంచ్ సోయినేని కరుణాకర్, నాయకులు చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, సంగ స్వామి యాదవ్, తూము మధు, నాగుల విష్ణు ప్రసాద్, నాగుల రాముగౌడ్, దడుగుల తిరుపతి, ఖమ్మం గణేష్, చిరివేరి శ్రీనివాస్‌గౌడ్, వస్తాదు కృష్ణ, వనపర్తి శంకర్, అక్కనపెల్లి నరేష్, మామిడాల శ్రీకాంత్, గంటల ప్రకాష్, జాగిరి సురేష్, బత్తిని ఎల్లయ్య, చిలుక ప్రభాకర్, మానుపాటి పర్శరాం, గాలి సాయి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు దోచుకున్న వాళ్ళను విడిచి జనాల కోసం ఉద్యమం చేసేటోళ్లపై కేసులా..

**- కోర్టు తీర్పును గౌరవిస్తూ, పై కోర్టులో సవాల్ చేస్తాం - ప్రజా ఓపత్రంలో బీజేపీ కుటిల బుద్ధిని నిలదీస్తాం - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్**

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ఇక్కడ కోట్లు సంపాదించి విదేశాలకు పారిపోయిన దొంగల ముఠాలపై కేంద్ర ప్రభుత్వం చర్యల్లేవంటూ మండిపడ్డారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసర ఆరోపణలు చేస్తూ రాహుల్ గాంధీపై కుట్రపూరిత కేసులకు బిజెపి ప్రభుత్వం పూనుకుంటుందని పేర్కొన్నారు. దమ్ముంటే దేశ ప్రజల సొమ్మును దోచుకున్న అదాని, నిరావ్ మోడీ, లలిత్ మోడీలపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి పార్టీకి కాలం చెల్లిందని అన్నారు. రాహుల్ గాంధీపై కక్షపూరితంగా బిజెపి కుట్రలు చేస్తుందని, అక్రమ కేసులకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడే ప్రసక్తి లేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జల్లం ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీరంగం, మాజీ ఎంపీటీసీ మచ్చ శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల శ్రీకాంత్, మండల కార్యదర్శి బాలసాని శ్రీనివాస్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, జిల్లా సోషల్ మీడియా మధుకర్, బండి పర్శరాం, ఆరెపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీ అవార్డులు ప్రదానం



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 2022-23 జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికైన పలు గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపిపి పడిగెల మానస, జడ్పీటీసీ పూర్మాని మంజుల చేతుల మీదుగా శుక్రవారం అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, ఇంచార్జి ఎంపివో శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలోని ఇంపీరియల్ గార్డెన్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతున్నందున ముస్లిం సోదరులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్, ఎస్ఐ లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో నిండిన చెరువు



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని బాలమల్లుపల్లె గ్రామంలో గోదావరి జలాలతో సోమయ్య చెరువు నిండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కస్తూరి లత మాట్లాడుతూ గోదావరి జలాలు రావడానికి కృషిచేసిన మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దీంతో వరి పంటలు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి లత తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నరేష్, వార్డు సభ్యులు లింగారెడ్డి, కిషన్‌రెడ్డి, ఎన్.బాలకిషన్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని వీడనున్న బండపల్లి ఎంపిటిసి

చందుర్తి, ప్రభాతవార్త : చందుర్తి మండలం బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి బిజెపి పార్టీని వీడనున్నారు. గడ్డం రణధీర్‌రెడ్డి బండపలిల ఎంపిటిసిగా గెలుపొందారు. ఎంపిటిసిగా గెలుపొందిన నాలుగు సంవత్సరాల కాలంలో అభివృద్ధి పనులకు ఎంపి నిధులు మంజూరు కాకపోవడంతో మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేయనున్నట్లు తెలిపింది. పార్టీలో గుర్తింపు లేకపోవడంతో ఓట్లు వేసిన ప్రజలకు నిధులు మంజూరు చేయలేకపోయానని అదే కారణంతో బిజెపికి రాజీనామా చేస్తున్నారు. తెలంగాణలో త ఎలుగుదేశం పార్టీకి మంచి రోజులు వస్తాయని ఇదే ఉద్దేశ్యంతో ఈ నెల 27వ తేదీన ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుని సమక్షంలో టిడిపిలో చేరుతానని ఎంపిటిసి రణధీర్‌రెడ్డి తెలిపారు.

## ఆటో బోల్తా విద్యార్థులకు గాయాలు

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మండలం నాగయ్యపల్లి సమీపంలో ఇంటర్ విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో బోల్తాపడడంతో పలువురు విద్యార్థులు తీవ్ర గాయాలపాలయ్యారు. వేములవాడలో ఇంటర్ పరీక్ష రాసి ఆటోలో ఇంటికి తిరిగి వెళ్తున్న క్రమంలో నాగాయ్యపల్లి శివారులో ఆటో బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయాలపాలు కాగా స్థానికులు గమనించి వెంటనే వారిని చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## కేసీఆర్‌ను కలిసిన తెరాస నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడ, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి కలిశారు. వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు గురువారం నాడు కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మనోహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.



# ఆర్టీసీ కార్గో సర్వీసు పేరుతో నిలువు దోపిడి

**- హైదరాబాద్ నుండి మంథనికి అధిక ఛార్జీలు వసూలు**

మంథని - ప్రభాతవార్త




ఆర్టీసీ కార్గో సర్వీసు సేవల ద్వార ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్న ప్రజలను ఆర్టీసీ అదికారులు కార్గో సేవల పేరుతో ప్రజలకు తెలియకుండా అధిక ఛార్జీలు వసూలు చేస్తూ దోపిడీకి గురిచేస్తున్నారు. ఆర్టీసీ కార్గోలో మంథని నుండి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుండి మంథనికి ప్రతిరోజు అనేకరకాలుగా కార్గో ద్వార వారి వస్తువులను రవాణా చేస్తుంటారు. గతంలో మంథనిలో కాని హైదరాబాద్‌లో కాని కార్గోలో వస్తువులను బుక్ చేస్తే నేరుగా మంథనికి అటు హైదరాబాద్‌కు చేరుకునేవి చార్జీకూడ రూ.100మాత్రమే తీసుకునే వారు ప్రస్తుతం ఎక్కడ బుక్ చేసిన వయా కరీంనగర్ అని బుక్ చేయటంతో పాటు డబుల్ ఛార్జీలు వసూలుచేస్తున్నారు. సికింద్రాబాద్ నుండి మంథనికి కార్గోలో వస్తువును బుక్ చేయగా నేరుగా మంథని బస్‌లో కార్గో వేయకుండా అక్కడి కార్గో సిబ్బంది దానిని కరీంనగర్‌కు బుక్ చేసి తరువాత మంథనికి బుక్ చేస్తున్నారు. దీనితో బుక్ చేసిన వ్యక్తికి రూ.140 వరకు ఛార్జీని వేస్తున్నారు. నేరుగా మంథని బస్‌కు కార్గో వేస్తే కేవలం రూ.100 మాత్రమే ఉంటుంది. దీనితో ప్రతి కార్గో బుకింగ్ పైన రూ.40వరకు ప్రజలు నష్టపోవాల్సి వస్తుంది. ఇదేమిటని కార్గో సిబ్బందిని అడుగుతే మా రూల్స్ ప్రకారం మేం బుక్ చేస్తున్నామని చెపుతున్నారని ప్రజలు వాపోతున్నారు. నమ్మకానికి భద్రతకు మారుపేరుగా నిలిచిన ఆర్టీసీ సేవలు కార్గో రూపంలో ప్రజలనుండి అధికంగా వసూలు చేయటం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకుని కార్గో సేవలను నేరుగా బుక్ చేసేవిధంగా చూడాలని కోరుతున్నారు. నేరుగా బస్సులు ఉన్నను వయా బుక్ చేయటంతో అధిక ఛార్జీలు పడుతున్నాయని వారు తెలిపారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు నూటికి నూరు శాతం డబ్బులు వాపస్ ఇవ్వాలి

**-సిపిఐ మావోయిస్టు పార్టీ కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) కర్మాగారంలో జరిగిన ఉద్యోగాల కుంభ కోణంలో నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన డబ్బులు నూటికి నూరు శాతం వాపస్ చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ మావోయిస్టు పార్టీ కోల్‌బెల్ట్ ఏరియా కమిటీ కార్యదర్శి ప్రభాస్ ఒక పత్రికా ప్రకటన గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌కు పంపారు. సుదీర్ఘ అంశాలు ప్రస్తావించిన ఆయన ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగాల కోసం అమాయక నిరుద్యోగుల నుంచి అధిక మొత్తంలో వసూలు చేసి ఇప్పుడు సగానికి తక్కువ డబ్బులు మాత్రమే చెల్లించడాన్ని ఆయన తప్పు పట్టారు. కార్మికులు ఉపాధి కోసం ఉన్నది అమ్ముకొని ఇచ్చారని, వారి డబ్బులు వారికి తప్పక ఇవ్వాలని ఆయన అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల పేరుతో ఎంతో మంది బ్రోకర్లుగా వ్యవహరించారని, అయితే అందరి కాకుండా కొన్ని తగ్గించారని, ఇప్పుడు 76 మందికి పరిమితం చేశారని ప్రభాస్ పేర్కొన్నారు. ఈ ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల వ్యవహారంలో డబ్బులు వసూలు చేసింది అందరూ ఎమ్మెల్యే అనుచరులు, ఆయన పార్టీ నాయకులు ఉన్నందు వలన ఎమ్మెల్యే బాధ్యత వహించి డబ్బులు వసూలు చేసి ప్రతి పైసా తిరిగి వాపస్ చెల్లించాలని, అలాగే వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని మావోయిస్టు పార్టీ కోల్‌బెల్ కమిటీ కార్యదర్శి ప్రభాస్ డిమాండ్ చేశారు. ఈ ఉద్యోగాల వలయంలో చిక్కుకున్న ముంజం హరీష్ ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా, మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వందలాది మంది యువకులు ఆందోళనలో ఉన్నారని, వారికి డబ్బులు వాపస్ చేసి ప్రధాన సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఇక ఈ విషయంలో అఖిల పక్షం పేరుతో ఒక కమిటీని ఏర్పాటు చేశారని, ఆ కమిటీ కూడా చేసింది ఏమీ లేదని అన్నారు. ఆ కమిటీతో పేరుతో కూడా డ్రామాలు జరిగాయని, ఇప్పటికైనా ఎవరి డబ్బులు వారికి ఇప్పించి వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు. అఖిల పక్షం వారు ఇప్పించిన చెక్కులు చెల్లక వారి ఇబ్బందులు తెలిపారు. కోల్‌బెల్ట్ ఏరియాలో పెచ్చరిల్లుతున్న రౌడీయిజం, గుండాయిజం పోకడలను ఆయన ఖండించారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ భూమాఫియాలను చేరదీస్తున్న చర్యలు గర్హనీయమని, ఆకయితాలను ఉసిగొల్పే చర్యలను ఆయన ఖండించారు. అలాంటి అసాంఘిక శక్తులను ప్రోత్సహించే చర్యలు మానుకోవాలని ఆయన సూచించారు. అలాంటి అసాంఘిక శక్తులకు ప్రజలు సరైన సమయంలో సరైన సమాధానం చెబుతారని ఆయన మరోసారి హెచ్చరిక చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి

**- బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గత నాలుగు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని, దీంతో వారి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వీరిలో ఎక్కువ శాతం ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని అన్నారు. జీవో 51ని సవరించి మల్టిపర్పస్ వర్క్ విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని రకాల హక్కులను కల్పించాలని అన్నారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి దళిత బంధులో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వినతి అందించిన వారిలో నాయకులు జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి, తిరుమల్, జగన్, వడకాపురం ఆనంద్, కల్వల సతీష్, వెంకటేష్, కరుణాకర్, విజయ్, వెంకటేశ్వర్ రావు, సురేష్, కొప్పుల శ్రీను తదితరులున్నారు.

## బిజెపి నాయకుడు కౌశిక హరి ఆరోపణల్లో వాస్తవం లేదు

**- సోమారపు వర్గీయుల వివరణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర నాయకుడు కౌశిక హరి రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణపై చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని బిజెపికి చెందిన నాయకులు ఖండించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బిజెపి కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి, నాయకులు పిడుగు క్రిష్ణ, పత్తి సంజీవ్, రాకుల్ కుసుమ కుమారి, బద్రి దేవేందర్, దాసరి శ్రీనివాస్, కోమళ్ల పురుషోత్తం, మిడివెల్లి సతీష్, కిషన్ రావు, బి.సుబాష్ తదితరులు మాట్లాడారు. కౌశిక హరి, ఆయన వర్గీయులు చేస్తున్న ఆరోపణలను వారు ఖండించారు. సోమారపు సత్యనారాయణను బిజెపి రాష్ట్ర నాయకులు బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్ స్వయంగా ఇంటికి వచ్చి పార్టీలోకి ఆహ్వానించగా, చేరారని తెలిపారు. ఆ తరువాత జరిగిన రాజకీయ పరిణామాలన్నింటిపై బిజెపి పార్టీ అధిష్టానానికి సమగ్రంగా ఒక లేఖ పంపుతున్నామని, ఈ విషయంపై పార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. సోమారపు సత్యనారాయణపై చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని ఖండించారు.




## క్షయ నిర్మూలన దినోత్సవం సంధర్భంగా ర్యాలీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీని పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ వరకు, తిరిగి మాతా శిశు సంరక్షణ కేంద్రం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ టిబి నిర్ధారణ పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ఈ మందులను రోజూ వారీగా తీసుకుంటే క్షయవ్యాధి నివారణ సులభంగా నయమవుతుందని, అనుమానితులు వెంటనే వారి దగ్గరలోని ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని అన్నారు. ర్యాలీ అనంతరం క్షయ వ్యాధిపై అవగాహన సమావేశాన్ని మాత శిశు సంరక్షణ కేంద్రం సమావేశ మందిరంలో నిర్వహించారు. వైద్య సిబ్బందితో టిబి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్‌డాక్టర్ కె.శ్రీధర్, ప్రగ్రాం అధికారి కెవి.సుధాకర్ రెడ్డి, కంటి వెలుగు నోడల్ అధికారి డాక్టర్ బి.మహేందర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి కాఆవేటి రాజగోపాల్, మండల వైద్యాధికారులు, ఇతర వైద్య అధికారులు, ఎస్‌టిఎస్, ఎస్‌టిఎల్ఎస్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్మికునికి టిబిజికెఎస్ నేతల పరామర్శ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వర్క్‌షాప్‌లో టైర్ సెక్షన్‌లో పని చేస్తున్న జనరల్ మజ్దూర్ మల్లికార్జున్ శుక్రవారం టైర్ లోడింగ్ చేస్తుండగా స్లిప్పయి కాలుమీద పడగా కాలు ఫ్యాక్చర్ అయ్యింది. ఈ మేరకు ఆయనను సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా విషయం తెలుసుకున్న టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ కార్మికున్ని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించాని సిఎంఓను వారు కోరారు. వారి వెంట నాయకులు అక్రముద్దీన్, బదావత్ శంకర్ నాయక్, కొంగర రవీందర్, ఆవునూరి రాజేశం, మామిడి తిరుపతి, అనిల్ రెడ్డి, బియ్యాని శ్రీను, ప్రవీణ్, అవినాష్ ఉన్నారు.

## సర్పంచ్‌లకు అవార్డుల ప్రధానం

మంథని - ప్రభాతవార్త

జాతీయ పంచాయితీ అవార్డులను అందుకున్న మంథని మండల ఉత్తమ గ్రామపంచాయితీ సర్పంచ్‌లను శుక్రవారం మంథని ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంపిడివో రమేశ్ ఆధ్వర్యంలో అవార్డులను అందించి ఘనంగా సత్కరించారు. స్థానిక ఎంపిడివో సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ అవార్డుల ప్రధానం కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 9 రకాల అంశాలలో మంథని మండలంలోని మండల స్థాయిలో ప్రతి అంశంలో మొదటి మూడుస్థానాలు పొందినట్లు వారు తెలిపారు. జాతీయ అవార్డులు గెలుచుకున్న పంచాయితీల్లో నాగారం, చిల్లపల్లి, మల్లేపల్లి, నాగెపల్లి, పుట్టపాక, మైదుపల్లి, మల్లారం గ్రామాలు ఉన్నట్లు వారు తెలిపారు. ఉత్తమ గ్రామపంచాయితీలుగా అవార్డులు గెలుచుకున్న గ్రామపంచాయతీల సర్పంచ్‌లను, కార్యదర్శులను ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, ఎంపివోతో పాటు వివిధ గ్రామాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మహాజనసభ

- రైతుల సంక్షేమం, అభివృద్దే లక్ష్యం
- ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల క్రాసింగ్ వద్ద నేరెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాజన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ గడచిన ఆర్థిక సంవత్సరంలో జరిగిన లావాదేవీలను రైతులకు వివరించారు. వడ్ల కొనుగోలులో తలెత్తే సమస్యలు, ఆటంకాలు లేకుండా కృషి చేస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసుకోవడానికి గల భూమిని, రైస్ మిల్లును ఏర్పాటు చేసుకోవడానికి మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్ల మధు, ఎంపిటిసి చెన్నమనేని వెంకట్రావు, చిన్న లింగాపూర్ సర్పంచ్ అవినాష్, ఎంపీటీసీ జైరేని రాము, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ కోమటి రాజిరెడ్డి, అబ్బాడి అనిల్‌రెడ్డి, రవీందర్‌రావు, కొండలరావు, కందు కూరి గణేష్‌గౌడ్, నారాయణ భూమయ్య, బాల రాజవ్వ, సీఈవో అజయ్, ఆఫీస్ సిబ్బంది రాజయ్య, అంజి, సాయి, వెంకటేష్, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# అబ్ కి బార్ కిసాన్ సర్కారు అంటున్న కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుద్దాం

- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పాలకుర్తి, ప్రభాతవార్త.** దేశంలో బిజెపి ప్రభుత్వం మోడీ నాయకత్వంలో చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు చరమగీతం పాడేందుకు అబ్ కి బార్ కిసాన్ సర్కారు అంటున్న కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని బసంతనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, అందుకే బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీ బాట పట్టిందని చందర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఈ పథకాలన్ని దేశ నలుమూలలకు విస్తరించాలంటే బిఆర్ఎస్ పార్టీని జాతీయ స్థాయిలో నిలబెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. పేగులు తెగేంత వరకు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చందర్ అన్నారు. లాఠీలకు, జైళ్లకు బయపడకుండా గులాబీ సైనికులు పని చేశారని అన్నారు. 60లక్షల మంది సభ్యత్వంతో బిఆర్ఎస్ పార్టీ పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా ఏక పక్ష విజయాలను సాధిస్తూ రికార్డులను తిరగరాసిందని చందర్ అన్నారు. ఇతరులకు పాలిటిక్స్ అంటే గేమ్... బిఆర్ఎస్‌కు మాత్రం టాస్క్ అని చందర్ అన్నారు. కన్నీళ్లు, కరువులతో అల్లాడిన తెలంగాణ నేడు పచ్చని పంటలతో కలకలలాడుతుందని అన్నారు. తెలంగాణ బిడ్డలు కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర పోతున్నారని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర తరువాత కూడా ఇంకా తాగడానికి నీళ్లు లేకపోవడం శోచనీయమని, మన రాష్ట్రం బాగుంటే సరిపోదని, దేశం కూడా బాగుండాలంటే బిఆర్ఎస్ జెండా ఢిల్లీలో రెపరెపలాడాలని అన్నారు. ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి కార్యకర్తలంతా పార్టీ బలోపేతం కోసం పని చేయాలని, రామగుండం నియోజక వర్గంలో పార్టీకి మరింత తోడ్పాటును అందరూ అందించాలని చందర్ అన్నారు. కరోనా కాలంలో కనబడిన సోమారపు సత్యనారాయణ, మక్కాన్‌సింగ్ ఇప్పుడు జోడో అని, భరోసా అని అంటున్నారని కోరుకంటి చందర్ విమర్శించారు. కరోనా కూడా లెక్క చేయకుండా తాము ఇంటింటికి తిరిగి సందర్భాలు చందర్ గుర్తు చేశారు. ఇవాళ కేవలం ఓట్ల కోసం మాత్రమే సోమారపు, మక్కాన్‌సింగ్‌లు ప్రేమ ఒలక బోస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇదే సమావేశంలో పార్టీ పరిశీలకునిగా హాజరైన జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా ప్రసంగించారు. అంతకు ముందు బసంతనగర్ తెలుగు మీడియం నుంచి సభాస్థలి వరకు కోరుకంటి చందర్ మహిళలతో కలిసి పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించారు. అడుగడుగునా మహిళలకు ఆయనకు నిరాజనం పలికారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నవీన్ కుమార్, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్యతోపాటు అన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలతోపాటు అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు హాజరయ్యారు.

# విలాసాగర్ గ్రామ పంచాయతీకి అవార్డుల పంట

-- గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్, కార్యదర్శి




**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ పంచాయతీకి అవార్డుల పంట పండింది. జాతీయ పంచాయతీ అవార్డు ప్రశంస అవార్డు ప్రశంస ప్రధాన మహోత్సవ కార్యక్రమంలో విలాసాగర్ గ్రామానికి ఐదు అవార్డులు వచ్చినట్లు గ్రామ సర్పంచ్ పింగళి రమాదేవి రమేష్, కార్యదర్శి మనోహర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి నుంచి కూడా విలాసాగర్ గ్రామ పంచాయతీ అన్ని రంగాల్లో తన అ ది. క్యే తా న్ ం చాటుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. ఒక మహిళా సర్పంచ్ గ్రామస్థుల గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. అభివృద్ధికి వీరంతా ఒక వైపు ఉంటే గ్రామ పంచాయతీ సెక్రటరీ మనోహర్ రెడ్డి పాత్ర మరువలేనిది. విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ తన కర్తవ్యాన్ని తుచా తప్పకుండా సర్పంచ్‌కు చేదోడు వాదోడుగా ఉంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఇప్పటి వరకు పనిచేస్తు వచ్చారు. ఉత్తమ నిజాయితీ మహిళా సర్పంచ్‌గా అవార్డు అందుకున్న పింగళి రమాదేవి రమేష్ పనితీరును ప్రతి ఒక్క అధికారి అభినందించడం అందరికి తెలిసిందే. గ్రామంలో పారిశుధ్యం తాగునీరు పన్నుల వసూలు విధానం వల్లే ప్రకృతి వనం ఏదైనా కావచ్చు. దానిని కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేసి గ్రామ అభివృద్ధి కోరకు నిరంతరం పాటుపడుతున్న వీరిని గ్రామస్తులు అభినందిస్తున్నారు. శుక్రవారం జమ్మికుంట మండల సభలో జరిగిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఎంపిటిసి, కార్యదర్శులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.... రాజకీయ నాయకుల సహాయ సహకారాలతో గ్రామస్థుల తోడ్పాటు ముఖ్యంగా కార్యదర్శి ఆలోచన విధానంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళిన్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చడం వల్లనే ఈ అభివృద్ధి సాధ్యమైందని ఆమె అన్నారు.

# అంగన్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ విజయ



**చందుర్తి, ప్రభాతవార్త :** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి మండలం బండపల్లి సర్పంచ్ న్యాత విజయ జార్జి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు పోషణ పక్వాడ్ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం రక్తహీనత గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి న్యాత విజయ జార్జి మాట్లాడుతూ పిల్లలు పోషకాహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, రక్తహీనత, ఐరన్ తయారయ్యే పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పోషన పక్వాడ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, సిప కవిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, ప్రభాతవార్త.** కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్‌లో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం గడపగడపకు తిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ యాత్ర డివిజన్ అధ్యక్షులు ఎండి.ముస్తాఫా ఆధ్వర్యంలో జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ పాలనలో పూర్తిగా ప్రజలు విసిగి వేసారిపోయి ఉన్నారని అన్నారు. వీరి పాలనలో ప్రజలు బతికే పరిస్థితులు లేవని అన్నారు. 500 రూపాయలున్న గ్యాస్ సిలిండర్ ధరను ఆకాశానికి అంటించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే సిలిండర్ అందిస్తుందని, పేదలందరికీ ఇళ్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5లక్షల రూపాయలు, ఆరోగ్య శ్రీ ద్వారా 5లక్షల రూపాయలను వైద్య ఖర్చులకు అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, యాత్ర చైర్మన్ ఎండి.ముస్తాఫా, కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, ఎస్సీ, బిసి, మైనారిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కరపత్రం ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** భారత రాష్ట్ర ట్రేడ్ కరపత్రాన్ని శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మారేపల్లి శ్రీనివాస్, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డే రత్నాకర్, దొడ్డే రాజేందర్, సరోజన, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థమే లక్ష్యంగా సమాజసేవకు సై అంటున్న యువత




రామగిరి, మార్చి24, ప్రభాతవార్త: ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థమే లక్ష్యంగావిద్యాను ఆర్జించే వయసులోనే యువతీ యువకులు సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహతో సేవా గుణం ప్రతి విద్యార్థిలో పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్. ఈ పథకం కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చదువుకుంటూనే విద్యాను ఆర్జించే వయసు నుంచే యువతీ యువకులు సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహతో సేవా గుణంతో ఎన్ఎస్ఎస్ ద్వారా భాగస్వాములైతూ తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులు కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బచ్చా నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సమాజసేవాకు సై అంటున్నారు. వివరాల్లోకి వెళ్ళితే సమాజ సేవా చేసే లక్ష్యంతో జాతిపిత మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా కళాశాలల విద్యార్థులు నిరుపేదల కష్టలను, సుఖాలను పాలు పంచుకునే లక్ష్యంగా 1969లో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంను దేశవ్యాప్తంగా మొదలు పెట్టారు. అందులో భాగంగానే అప్పటి నుంచి విద్యాను ఆర్జించే విద్యార్థులు విద్యా వయస్సు నుంచి యువతీ యువకుల్లో సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ పెంపొందిఉతూ వస్తుంది. దీంతో ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా కాళాశాలలోని విద్యార్థులు ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థమే లక్ష్యంగా సమాజసేవకు సై అంటున్నారు. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలకు వారి వంతుగా సమాజికలో బాధ్యతతో అవగాహన కల్పించడంతో పాటు సేవా క్యార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

నాకోసం కాదు నీకోసమే..ఎన్ఎస్ఎస్ సేవకు లు..: జాతిపిత మహిత్మా గాంధీ శతజయంతి సందర్భంగా మొదలైనా జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమం తొలినాళ్ల నుంచే నేటి వరకు అనేక మంది విద్యార్థులకు ఆకర్షిస్తోంది. యువతను సమాజ సేవకులుగా భావి నాయకులుగా తీర్చిదిద్దుతున్నది. ఎన్ఎస్ఎస్‌లో చేరిన విద్యార్థుల్లో వ్యక్తి గత క్రమశిక్షణ, వ్యక్తిత్వం వికాసం పెంపొందుతాయి. ఈపథకంలో భాగంగా ఎన్ఎస్ఎస్‌వలంటీర్లు తరుచూ ప్రత్యేక శిబిరాలు (వారంరోజులు) నిర్వహించి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపుతున్నారు. అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్లు తమ ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులు మండలంలోని లొంక్కకేసారం ఒక్కో గ్రామాన్ని దత్తతగా తీసుకున్నారు. అందులో భాగంగా గత ఐదు రోజులుగా రోజుకో సేవా కార్యక్రమాన్ని ఎన్నుకుంటూ సేవా చేస్తున్నారు. ఈక్రమంలో రామగిరి మండలంలోని లొంక్కకేసారం గ్రామంలో మొదటి రోజు గ్రామంలోని వీధుల్లో పరిశ్రభతలు, రెండో రోజు అంగన్‌వాడీ కేంద్రంలో క్లీన్ అండ్ క్లీన్‌తో పాటు నూతన కేంద్రంను తలపించేలా (రంగులు) సున్నం వేవారు. మూడోరోజు గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్యాశిబిరం ఏర్పాటు చేయించి పరిక్షలు నిర్వహించి అందుబాటులో ఉన్న తగు మందులను అందించారు. నాలుగో రోజులో భాగంగా పశు వైద్యాశిబిరాన్ని ఏర్పాటు చేసి పశు సంరక్షణకు వాటి ఆరోగ్యా పరిరక్షణలకు తగు టీ కాలను వేయించారు. అలాగే ఐదోవ, ఆరోవ, ఏడోవరోజుల్లో పుండ్స్ జామ్, కిచెన్ గార్డెన్, అవినెషన్ ప్లాంటేషన్‌లపై కార్యక్రమాలను ప్రణాళికలో భాగంగా చేపట్టనున్నారు.

దేశాభివృద్ధికి దోహదం చేస్తున్న పథకం..: కోణార్క్ సూర్య దేవాలయంలోని చక్రాన్ని ఎన్ఎస్ఎస్ చిహ్నంగా తీసుకున్నారు. ఇది జీవన గమనానికి ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సామాజిక మార్పు కోసం చేసే నిరంతర ప్రయత్నంకు చిహ్నం. సంకేతంలో ఉన్న ఎరుపు రంగు యువ చైతన్యానికి నిదర్శనం. నీలం రంగు సమాజ సేవకు యువత సిద్ధంగా ఉన్నారనే విషయానికి సంకేతం. దేశ ప్రగతిలో యువత పాత్ర కీలకం వారి శక్తియుక్తులకు సామాజిక స్పృహ, దేశ భక్తి తోడైతే సరైన మార్గంలో పయనిస్తారు. దేశాభివృద్ధికి సహకరిస్తారు. ఈ ఉద్దేశంతోనే జాతీయ సేవా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం జాతిపిత మహిత్మా గాంధీ శతజయంతి సందర్భంగా ప్రారంభించింది. దేశంలో అనేక కళాశాలల్లో ఈ పథకం అమలవుతుంది. ఈ పథకం యువతను సామాజ సేవకులుగా తీర్చిదిద్దుతూ దేవాభివృద్ధికి దోహదం పడుతుంది. 1969లో జాతీయ సేవా పథకం సెప్టెంబర్24న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంను దేశవ్యాప్తంగా ప్రారంభమైంది. ఈ జాతీయ సేవా పథకం భావితరాల భవిషత్తును నిర్ణయిస్తుంది. వారి బంగారు భవిష్యత్తుకు బటాలు వేస్తుంది. విద్యా యువకులు సంఘ సేవా చేయడం వారిపై బాధ్యత ఉటుంది. అది ప్రతి విద్యార్థి మానవత లక్షణం ఆ లక్షణంలో భాగంగా వారం రోజులపాటు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించే ప్రత్యేక శిబిరంలో నేను భాగస్వామైతున్నాం.....రామగిరి మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల వి.గణేష్ విద్యార్థి.

జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో విద్యాను అభ్యసించే ప్రతి విద్యార్థి సేవా వాభావం, దేశభక్తి, సామాజిక స్పృహతో సేవా గుణంతో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్‌లో భాగస్వామౌవడం వారి ప్రదాన బాధ్యత. అందులో భాగంగా రామగిరి మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలోని విద్యార్థులు కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ డాక్టర్ బచ్చా నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వారం రోజుల పాటు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్నా, ఇందులో భాగంగా రోజుకో సేవా కార్యక్రమంకు సంబంధించిన కార్యక్రమాలు స్వచ్ఛత, హరితహారం, వైద్యసేవాలు, వీధుల్లో పరిశుభత, ప్రజల్లో అవగాహణ కార్యక్రమాలు చేపడు తున్నాం.....కీర్తన రామగిరి మండలంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని.

## ఉద్యాన పాలిటేక్నిక్ విద్యార్థుల ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం



రామగిరి, మార్చి24, ప్రభాతవార్త: జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ద్వారా మండలంలోని ఉద్యాన పాలిటేక్నిక్ విద్యార్థులు సేవా స్ఫూర్తితో గత నాలుగు రోజులుగా వైస్ ప్రిన్స్‌పాల్ బచ్చా నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమంలో భాగంగా వారంరోజుల పాటు ప్రత్యేక శిబిరంను ఏర్పాటు చేసి వివిధ సేవా స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని లోంకకేసారం గ్రామంలోని పుశువుల సౌకార్యర్థం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పశువైద్యాధికారి దుర్గ ప్రసాద్ పర్యవేక్షణలో గ్రామంలోని పలువురు పశువులను పరీక్షించారు. అదే విధంగా గాలికుంట వ్యాధి నిర్ధారణ, నట్టల నివారణ టీకాలను వేయించారు. అదే విధంగా పశు యాజమానులకు వాటిని జాగ్రత్తగా చూసుకోవడంలో భాగంగా తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మండల పశు సంవర్థక శాఖ సిబ్బంది వివిఎ్ఓ నారాయణ, అసిస్టెంట్ మల్లికార్జున్, ఉప సర్పంచ్ ఓదేలు, ఉద్యాన పాలిటేక్నిక్ కళాశాల అధ్యాపక సిబ్బంది జి.చంద్రశేఖర్, డి.శృతి, రవీందర్, రమేష్, గ్రామంలోని పశు యాజమానులు, కళాశాల విద్యార్థులున్నారు.

## ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి కాటారం పిఏసీఎస్ చైర్మెన్ చల్లా

రామగిరి, మార్చి24, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కాటారం మండలం పిఏసీఎస్‌సీ చైర్మెన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం రామగిరి మండలంలోని కల్వచర్ల, నాగేపల్లి, బేగంపేట్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న 10వ తరగతి పేద విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సీలు, తదితర కాటారం మండలం పిఏసీఎస్‌సీ చైర్మెన్ చల్లా నారాయణరెడ్డి వస్తువులను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత పాఠశాలలను ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా బాలికల, బాలుర రెసిడెన్సీయల్ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. అందులో కార్పోరేట్ స్థాయిలో విద్యాను అందించడంతో పాటు ప్రతి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంవత్సరంకు రూ. 12500లను ఖర్చు చేస్తుందన్నారు. అదే విధంగ మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి సకల సౌకార్లను కల్పించడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో తన వంతుగా మంథని నియోకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల్లో విద్యాను అభ్యసిస్తున్న పలువురు 10తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సీలు, తదితర కాటారం మండలం పిఏసీఎస్‌సీ చైర్మెన్ చల్లా నారాయణరెడ్డి వస్తువులను అందజేయడం జరుగుతుంద న్నారు. ప్రతి విద్యార్థికి వచ్చే ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత చదువులను అభ్యసించి కలెక్టర్లు, పోలీస్ అధికారులు, డాక్టర్లు తదితర వారు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆంకాక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆరెళ్ళి దేవక్క, కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ, ఉపసర్పంచ్ వేము కనుకయ్య, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, దిష్టిబొమ్మ దగ్ధం



తిమ్మాపూర్, ప్రభాత వార్త: ఏఐసిసి మాజీ అధ్యక్షులు, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ చౌరస్తాలో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై బిజెపిని ప్రశ్నించద్దనే నేపంతో, కక్షపూరితంగా వ్యవహరించి రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారు. దేశంలో పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పై దేశాన్ని కుదిపేస్తున్న ఆదాని – హిందెన్ బర్గ్ అంశంపై పార్లమెంట్‌లో మాట్లాడొద్దనే దురుద్దేశంతోనే బిజెపి ఇలా చేసిందని, రాహుల్ గాంధీకి పదవులు ముఖ్యం కాదని, ప్రజల సమస్యలే ముఖ్యం అన్నారు. బిజెపి రాహుల్ గాంధీ వేసే ప్రశ్నలకు భయపడి సూరత్ కోర్టు వేసిన రెండేళ్ల శిక్షను అవకాశంగా తీసుకుని అనర్హత వేటు వేశారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపల్లి రమణా రెడ్డి, నాయకులు గవ్వ రాజేందర్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భీమా సొమ్ము అందజేత



తిమ్మాపూర్, ప్రభాత వార్త: శ్రీరామ పురుషుల పొదుపు సంఘం మహాత్మ నగర్ సభ్యుడు దూశెటి మహేందర్ రెడ్డి ఇటీవల కాలంలో ప్రమాదం వల్ల చనిపోయారు. వారికి కావాల్సిన ప్రమాద భీమా క్లైం రూ. 2 లక్షలు వారి నామిని దూశెటి నారాయణ రెడ్డి సమితి అధ్యక్షులు వావిలాల అంజిరెడ్డి, సంఘం అధ్యక్షులు కొండల్ రెడ్డి, పాలకవర్గం అడిచర్ల సత్యనారాయణ, మధుపు అనంత రెడ్డి, అడిచర్ల సతీష్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి, బాల్ రెడ్డి, నూతన పాలకవర్గం కనకయ్య, రామకృష్ణ, సంఘం గణకులు కొట్టాల నాగరాజు అందజేశారు.

## ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

ధర్మపురి, ప్రభాతవార్త: రాహుల్‌గాంధీపై లోక్ సభలో వేసిన అనర్హత వేటును నిరసిస్తూ ధర్మపురి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన శుక్రవారం దేశ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతుందని, ఇలాంటి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశంకోసం ప్రాణాలు అర్పించారని, రాహుల్‌గాంధీ సైతం తన ప్రాణాలను లెక్కచేయకుండా దేశంకోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం పూర్తిగా లేకుండా పోయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, సింహరాజు ప్రసాద్, కుంట సుధాకర్, మొగిలి, కోరుట్ల శ్రీను, శ్రీపతి సత్యనారాయణ, రఫీయోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాకతీయ హైస్కూల్‌లో కిడ్స్ ఫెస్టివల్ సంబరాలు

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలోని శ్రీ కాకతీయ హైస్కూల్‌లో శుక్రవారం కిడ్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో శ్రీ కాకతీయ హైస్కూల్ అధ్యాపక బృందంతో కిడ్స్ ఫెస్టివల్ కార్యక్రమం విద్యార్థుల ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కాకతీయ విద్యాసంస్థల అధినేత ఏ. సుధాకర్ రావు మాట్లాడుతూ... ఆటపాటల్లో కూడా శ్రద్ధ చూపాలని రాబోయే రోజుల్లో ఇంకా నాణ్యమైన విద్యను అందిస్తానని అలాగే క్రీడా కార్యక్రమాలు కూడా నిర్వహించి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు రాణించే విధంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తామని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు, చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని, అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు వరాల శ్రీనివాస్,




సంపత్ రెడ్డి, మురార్జీ, సుష్మ, హరీష్, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపిడివో కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఆత్మీయ సత్కారం

## -- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించాలి
## -- ఎంపిపి దొడ్డే మమత, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం

జమ్మికుంట, ప్రభాత వార్త:
ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించాలని ఎంపిపి దొడ్డే మమత, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం అన్నారు. జాతీయ పంచాయతీ అవార్డ్ ప్రశంసా పత్రాల ప్రధాన మహోత్సవ కార్యక్రమం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపిపి దొడ్డే మమత ఆధ్వర్యంలో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు ప్రశంసా పత్రాలను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు, హరిత హారం, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, వీధి దీపాలతో పల్లెల్లు వెలిగిపోతున్నాయని, గ్రామ పంచాయతీలు పట్టణాలను తలపిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. మమ్మల్ని గెలిపించుకున్న ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి సాయశక్తుల కష్టపడాలని తెలిపారు. అభివృద్ధి కోసం ఖర్చు పెట్టిన పనులకు బిల్లులు రాలేదని, పలువురు సర్పంచులు ఆవేదన



వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పూర్తి చేసిన పనులకు బిల్లులు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డే మమత, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, ఎంపిడివో కల్పన, ఏపివో సతీష్ కుమార్, మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సనా జువేరియా పర్యవేక్షణలో వైద్య సిబ్బంది ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా మాట్లాడుతూ... జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం భారత దేశంలో టిబి నిర్మూలనకు సంబంధించిన ప్రధాన ప్రభుత్వ సంస్థ, టిబి నిర్మూలన కోసం జాతీయ వ్యూహాత్మక ప్రణాళిక 2017 - 2025 వ్యాధిపై సమరం సాగిస్తోందని అన్నారు. టిబి ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేయడమే కాకుండా ఒక్కోసారి మూత్రపిండాలు, వెన్నెముక, మెదడు, గర్భాశయం వంటి కీలక అవయవాలను సైతం ప్రభావితం చేస్తుందని అన్నారు. ఇలాంటి మహమ్మారి పై 2030 నాటికి విజయం సాధించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకెళ్తుందని అన్నారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం జరుపుతున్నారని పేర్కొన్నారు. ఈ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీలో వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా, శంకర్ రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, టిబి సూపర్‌వైజర్ రాజు, ల్యాబ్ సూపర్‌వైజర్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిబి కేసుల నమోదులో ఉత్తమ ఏఎన్ఎంకు ప్రశంస

మల్యాల, ప్రభాత వార్త:
ప్రపంచ టిబి నివారణ దినోత్సవం సందర్భంగా మల్యాల మండల



ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉప కేంద్రం ఏఎన్ఎం జమున ఉత్తమ ఏఎన్ఎం గా ఎంపికైంది. ఈ మేరకు ఆమె టిబి వ్యాధిగ్రస్తుల గుర్తింపు నమోదు లో ఉత్తమ సేవలకు గాను శుక్రవారం మండల స్థాయిలో ఉత్తమ ఏఎన్ఎం గా ప్రకటించి జిల్లా వైద్య అధికారి శ్రీధర్ ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి, టిబి నివారణ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అధ్యాపకుని డాక్టరేట్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మండలంలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాల హెచ్ అండ్ యస్ ( ఇంగ్లీష్ ) విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న పి. వీరేందర్ కుమార్ గైడ్ బి. దీప జ్యోతి ఆధ్వర్యంలో కాకతీయ విశ్వ విద్యాలయం, వరంగల్ పిహెచ్‌డి పట్టాను ప్రధానం చేసిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. లైఫ్ టు లాంగ్వేజ్ అండ్ లాంగ్వేజ్ ట లైఫ్ రామచంద్రమౌళి యొక్క వర్క్స్ ఆఫ్ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్ అనే అంశం పైన పరిశోధనకు ఈ డాక్టరేట్ పట్టాను పొందారని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.... మారుతున్న కాలానికి, ప్రపంచంలో వస్తున్న నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా విద్యార్థులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సరికొత్త పరిశోధనలు కూడా చేపట్టాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. ప్రసాద్ రాజు మాట్లాడుతూ.... మరింత ఉత్సాహంతో హెచ్ అండ్ యస్ విద్యార్థులకు విద్య బోధన చేస్తూ విద్యార్థుల ప్రతిభకు తోడ్పడాలని కోరారు. అధ్యాపకుడిగా 17 సంవత్సరముల విద్యాబోధన అనుభవం కలిగి ఉండి, డాక్టర్ పట్టా పొందిన వీరేందర్ కుమార్ అధ్యాపకుడిని అనుభవం కలిగి ఉండి, డాక్టర్ పట్టా పొందిన వీరేందర్ కుమార్ అధ్యాపకుడిని చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద రాజు, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహా రెడ్డి అభినందించారు. పాలనాధికారి పారుమెల్ల రామారావు, ఇతర డిపార్ట్‌మెంట్ విభాగాధిపతులు, మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

# చిరు ధాన్యాలపై విద్యార్థులకు పోటీలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
జాతీయ పోషణ పక్షత్సోవాల్లో భాగంగా మండలంలోని అన్ని పాఠశాల



విద్యార్థులకు చిరు ధాన్యాలు, సమతుల్య ఆహారం, చిరు ధాన్యాల ఉపయోగాలు వాటి అంశంపై శుక్రవారం వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. రేణికుంట, మహాత్మనగర్, అల్గునూర్, సంగంపల్లి, రామకృష్ణ కాలనీ, నుస్తులాపూర్ గ్రామాల్లో పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నుస్తులాపూర్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి సర్పంచ్ రావుల రమేష్, ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి, స్కూల్ హెచ్ఎం వెంకటేశ్వర్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు రజిత, భూలక్ష్మి, ఆశాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# మరిన్ని అవార్డులు సాధించాలి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూరు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. తిమ్మాపూర్ ఎంపిడివో కార్యాలయంలో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నిర్వహించిన పంచాయతీ రాజ్ మండల స్థాయి అవార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజా ప్రతినిధులను, అధికారులను ఘనంగా సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు. దేశంలో తెలంగాణ పంచాయతీలే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సిఎం కేసీఆర్ చొరవతో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు. అందుకే ఏటా ప్రకటించే దీన్ దయాళ్ పురస్కారాల్లో తెలంగాణ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్ లకు అవార్డులు వస్తున్నాయని పేర్కొన్నారు. దీని వెనుక ప్రజా ప్రతినిధుల కృషి, ప్రజల సహకారం ఉందని, ముందు ముందు కూడా ఉండాలని ఆకాంక్షించారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీలకు జాతీయ అవార్డుల సన్మానం



**వీణవంక, ప్రభాత వార్త:**

ఉత్తమ ప్రతిభ కనబర్చిన పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డుల సన్మాన కార్యక్రమం ఎంపిపి ముసిపట్ల రేణుక అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నేషన్ పంచాయతీ అవార్డులలో భాగంగా స్టేట్ సెలక్షన్ కమిటి వారిచే జారి చేయబడిన ఆన్‌లైన్ బేస్డ్ విధానం ద్వారా 9 పంచాయతీలు 9 అంశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలంలోని 8 గ్రామ పంచాయతీలు ఎలబాక, గంగారం, హిమ్మత్ నగర్, కిష్టంపేట, నర్సింగాపూర్, శ్రీరాముల పేట, రెడ్డిపల్లి, మామిడాలపల్లి గ్రామపంచాయతీల సర్పంచ్, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శులకు, పంచాయతీ ఆపరేట్లకు, ప్రశంస పత్రం, శాలువాతో సన్మాన కార్యక్రమం జరిగింది. పల్లెప్రగతి కార్యక్రమం విజయవంతం చేసినందుకు అన్ని గ్రామ పంచాయతీల ఆపరేట్లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత, మండల ప్రత్యేక అధికారి పవన్ కుమార్, డిప్యూటి సీఈవో యూనిసెఫ్ జిల్లా కో ఆర్డినేటర్ కిషన్ స్వామి, కె. శ్రీనివాస్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రాజయ్య తహాశీల్దార్, కె. ప్రభాకర్ మండల పంచాయతీ అధికారి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

# పోటీతో గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలి

**వీర్నపల్లి, ప్రభాతవార్త:**



పోటీతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని జడ్పీటీసీ గుగులోతు కళావతి సురేష్‌నాయక్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో జాతీయ పంచాయతీ అవార్డుల ఎంపికలో పురోగతి కనబర్చిన గ్రామాలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో దేశంలో అగ్రగామిగా వీర్నపల్లి మండలంలో గ్రామాలు నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎమ్మార్వో తఫజుల్, సర్పంచులు దినకర్, లక్ష్మిరాజం, కరుణ, రవి, శ్రీనివాస్, ప్రమీల, భారతి, సుజాత, భారతి, కళ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు అరుణ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ పంచాయతీ అవార్డులకు ఎంపికైన సర్పంచులు,

## కార్యదర్శులను సన్మానించిన ఎంపిపి రేణుకాదేవి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని 13 గ్రామ పంచాయితీలు నేషనల్ పంచాయతీ అవార్డుల పురస్కారాలకు ఎంపిక కావడంతో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో మండలంలోని కొలనూరు, కనగర్తి, ఉప్పరపల్లి, గోపురపల్లి, హరిపురం, గుండ్లపల్లి, పిట్టల ఎల్లయ్యపల్లి, గుంపుల, అబ్బిడిపల్లి, కొమిరె, భీమరిపల్లి, మడక, జీలకుంట గ్రామాల సర్పంచులకు కార్యదర్శులకు శాలువాలతో సన్మానించి మెమెంటోలను సత్కరించారు. అలాగే పంచాయతీ ఆపరేటర్లకు సైతం సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి రేణుకాదేవి మాట్లాడుతూ.... మండలంలోని 13 గ్రామ పంచాయతీలు నేషనల్ అవార్డు పురస్కారాలకు ఎంపిక కావడం సంతోషకరమని సర్పంచులను, కార్యదర్శులను అదేవిధంగా కంప్యూటర్ ఆపరేట్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో అబ్దుల్ వాజీద్ వారితో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుండేటి మధు యాదవ్, కర్క మల్లారెడ్డి, సామ మనమ్మ శంకర్, కోట దామోదర్ రెడ్డి, పల్లె ఓదెలు, పిట్టల సరిత రవి కుమార్, పులుగు తిరుపతి రెడ్డి, తిప్పారపు చిరంజీవి, ఓజ్జ కోమలత శ్రీనివాస్, మూల ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి, పత్తి మాలతి సమ్మిరెడ్డి, కల్లపల్లి సరిత రవి, మ్యాడగోని భాగ్యమ్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు ఆవార్డులు ప్రధానం

**పెగడపల్లి - ప్రభాతవార్త :**

మండల స్థాయిలో తొమ్మిది విభాగాలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 19 గ్రామా పంచాయతీలకు దీన్ దయాల్ ఆవార్డులను ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ప్రధానం చేశారు. గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటీసీలకు సన్మానం చేసి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, ప్రత్యేక అధికారి గోపాల క్రిష్ణ మూర్తి, ఎంపివో మహేంధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసీలు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన వారి కుటుంబానికి ఆర్థిక సాయం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మడుపు లింగయ్య కుటుంబాన్ని కొలనూర్ ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్ పరామర్శించి వారి కుటుంబానికి బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్, మధునయ్య, ఉప్పు ముత్యం, సిరిసేటి సారయ్య, తోట తిరుపతి, మడుపు ప్రశాంత్, పిట్ట శివతేజ, మడుపు రాజు లు పాల్గొన్నారు.

# సహకార సంఘాల రైతుల అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రణాళిక

## పిఏసిసిఎస్ చైర్మన్ ప్రొద్దుటూరు సంజీవ రెడ్డి

**శంకరపట్నం, ప్రభాత వార్త:**



వ్యవసాయ సహకార సంఘం రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామని శుక్రవారం బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పొద్దుటూరు సంజీవ రెడ్డి హజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతుల సంక్షేమం కోసం సొసైటి పనిచేస్తుందని, వారికి సకాలంలో రుణాలను ఇస్తూ ప్రైవేటు అప్పుల బారిన పడకుండా చూస్తున్నామని, క్రాప్ లోన్లు, దీర్ఘకాలిక రుణాలు ఇప్పటి వరకు కోట్ల రుణాలను ఇచ్చామని, విత్తనాలు, ఎరువులు, వరి కొనుగోలు ద్వారా వచ్చిన లాభాలతో సొసైటి అభివృద్ధి చేస్తున్నామన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో వారికి పంట అవసరాలకు అనుగుణంగా రుణాలు ఇస్తున్నామని, సహకార సంఘాలలో మెట్‌పల్లి సహకార సంఘం కరీంనగర్ జిల్లాలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. సంఘంలోని నాలుగు ఎకరాలకు పైగా కలిగిన రైతులకు ఆర్థిక సహాయం ఫెర్టిలైజర్స్ అందజేస్తున్నామని, చేతికందాక పంట రుణాలతో పాటు ఫెర్టిలైజర్స్ రుణం కూడా చెల్లించాలన్నారు. అదే విధంగా మెట్‌పల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కన్నాపూర్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు భూసేకరణ జరుగుతున్నదని ఆయన తెలిపారు. సంఘం ప్రైవేటు వ్యాపారుల కన్నా తక్కువ ధరలకు ఎరువుల బస్తాలను అందజేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

# ముత్తారం యాదవ సంఘం మండల యూత్ అధ్యక్షులుగా చెలుకల యుగేంధర్ యాదవ్

**ముత్తారం, ప్రభాతవార్త.**



అఖిల భారత యాదవ సంఘం ముత్తారం మండల యూత్ అధ్యక్షులుగా పోతారం గ్రామానికి చెందిన చెలుకల యుగేంధర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉడత పర్వతాలు, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహి ంచారు. రాగా ముత్తారం మండల యూత్ అధ్యక్షులుగా యు గేంధర్ యాదవ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల యూత్ అధ్యక్షులు యుగేంధర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కులస్థుల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్, సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, కేశనపల్లి ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు యాదవ్, ఓడేడు మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ మారేడుకొండ సమ్మయ్య యాదవ్ తదితరులున్నారు.

# జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను అందించిన ఎంపిపి,

**శంకరపట్నం, ప్రభాత వార్త:**




మండల స్థాయి జాతీయ గ్రామ పంచాయతీ అవార్డులను శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరోజన, ఎంపిడివో బషీరుద్ధీన్ లు జాతీయ గ్రామ పంచాయతీ, అవార్డులు పొందిన పంచాయతీ గ్రామ సర్పంచులను, ఎంపిటిసిలను, పంచాయతీ కార్యదర్శులను, 9 గ్రామ పంచాయతీలు తాడికల్, ఎర్రడపల్లి, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపిటిసిలు గ్రామ పంచాయతీ కార్యదర్శులను వారికి ఘనంగా సన్మానించి శాలువాతో 3సత్కరించి వారికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంపిపి సరోజన మాట్లాడుతూ.... మిగతా గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, వీరిని స్పూర్తిగా తీసుకుని మిగతా గ్రామాలను అభివృద్ధి చేస్తూ, ప్రజలకు సేవలు అందిస్తూ, రానున్న రోజుల్లో ఈ అవార్డులను మిగతా వారు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల అధ్యక్షులు, సర్పంచులు సుజాత, సంపత్, రంజీత్ రావు, ఎంపిటిసిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధే సిఎం కేసీఆర్ లక్ష్యం

- వ్యాపారుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం
- మారుమూల ప్రాంతాల్లో మార్కెట్ల నిర్మాణం
- జగిత్యాల మామిడిపండ్లుకు దేశంలోనే డిమాండ్
- షేడ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతాంగ అభివృద్ధికి వ్యాపారుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల చల్‌గల్ మామిడి పండ్ల మార్కెట్‌లో రూ.6 కోట్లతో నిర్మించిన 4 కవర్ షెడ్డులను ప్రారంభించి,మార్కెట్‌లను పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డిలు.మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలో అత్యుత్తమ మ్యాంగో,మామిడి కాయ జగిత్యాలలో లభిస్తుందన్నారు.సంజయ్‌కి అన్ని విధాలుగా



సహకరిస్తూ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని రైతులు వ్యాపారులు మ్యాంగో మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.వివిధ రకాల పండ్ల మార్కెట్‌లకు జగిత్యాల జిల్లా అనుకూలంగా ఉంటుందని అందులో భాగంగానే మారుమూల గ్రామాలలో షెడ్ల ఏర్పాటుతో పాటు వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటుచేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత,మారుమూల ప్రాంతాల్లో రోడ్లు వ్యవసాయ తాగునీటి సౌకర్యం ఎంతగానో పెరిగిందన్నారు.తెలంగాణ నేడు సాగు వ్యవసాయ నీటి వసతి ఎంతగానో ఉన్నదని ఏ పంటలు పండించిన నేటికి కొదవ లేకుండా ఉన్నదని రైతులు నీటిని సద్వినియోగం చేసుకొని పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడి పొందాలన్నారు.రైతుపక్షపాతి ప్రభుత్వానికి అండగా ఉండాలని వ్యాపారులను రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మాధురి,మున్సివల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న,మార్కెటింగ్ అధికారులు ప్రకాష్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,మాజీ ఎఎంసి చైర్మన్ దశరథరెడ్డి,మైనార్టీ నాయకులు అమీన్,మ్యాంగో ట్రేడర్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ భద్రతే షీ టీమ్ లక్ష్యం : జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** మహిళల భద్రత కొసం జిల్లాలో షీటీం సమర్ధవంతంగా పని చేస్తుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. ఉమెన్ సేఫ్టీ, క్రైమ్స్,అన్లైన్ ప్రాడ్స్ వంటి అంశాలపై సాయి మణికంఠ పంక్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళ భద్రత షీటీం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మహిళ రక్షణ షీ టీం ఉద్దేశం అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి దేశంలో ఎక్కడ లేనటువంటి ఆవిష్కరణలో భాగంగా మహిళల రక్షణ,భద్రత కోసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహిళ సురక్షిత అంటే మహిళలకు మాత్రమే బాధ్యత కాదు ఇది అందరి భాధ్యత అన్నారు. మీ ముందు ఎవరైన విద్యార్థులను కాని మహిళలను ఇబ్బంది గురి చేయడం,ఈవ్ టిజింగ్ చేసినప్పుడు ప్రశ్నించే భాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు.మహిళలను ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు వెంబడిసై జిల్లా షీటీం నెంబర్ 8712656425 సమాచారం అందించాలని సూచించారు.విద్యార్థిని,విద్యార్థులు సోషల్



మీడియా, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగాం వంటి వాటికి దూరంగా ఉండాలని శ్రద్ధగా చదువుకోవాలని అన్నారు.సైబర్ నేరాల ఆన్‌లైన్ ప్రాడ్స్ మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు.మీ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు, బంధువులకు ఇలాంటి నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారానే వికాసం,ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు.పోలీస్ అధికారులు ఉపాద్యాయిలు అందరు ఇప్పుడు హోదలో ఉన్నారంటే దానికి ప్రదాన కారణం చదువు అన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనంలో మంచిగా చదువుతూ యుక్త వయసులో కాలేజి జీవితంలోకి వచ్చార నిర్లక్ష్యంతో జీవితం నాశనం చేసుకుంటారని అన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని అన్నారు.తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి అశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి విశ్వ ప్రసాద్, అనిల్ కుమార్,ఎంఈవో దూస రఘపతి, షీటీం ఎస్ఐ ప్రేమ్‌దీప్,ఎస్ ఐ రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పని చేస్తూ పదోన్నతి పొందిన 68 మంది సిబ్బందిని సిపి కార్యాలయంలో ఆమె అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు వాఖలో పదోన్నతి ద్వారా స్థాయిలో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతలను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సిపి అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఆ రైలు మధూకర్, శ్రీధర్, విష్ణు, ప్రసాద్, రామగుండం కమీషనరేట్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్ఎస్ఐలు రాజేష్, ప్రవీణ్, అనిల్, విశ్వజాలు పాల్గొన్నారు.



# నృసింహాలయాన్ని దర్శించుకున్న సినీ డైరెక్టర్ హరిష్ శంకర్



**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని ప్రముఖ సినీ దర్శకులు హరీష్ శంకర్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అర్చకులు, వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రాన్ని ఆయనకు అందించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్ శ్రీనివాస్‌లు స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాన్ని హరీష్ శంకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న కేసీఆర్ సర్కారు

- జిడికె 11వ గనిపై గేట్ మీటింగ్‌లో ములుగు ఎమ్మెల్యే సీతక్క



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను కెసిఆర్ సర్కారు నొక్కేస్తున్నదని ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గనిని శుక్రవారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తానని మలుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. కార్మికుల పక్షాన కాంగ్రెస్ ఎప్పటికీ అండగా ఉంటుందని అన్నారు. సిఎం కెసిఆర్ సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో గెలిచిన సందర్భంగా కార్మికులకు చేస్తానని హామీలను నెరవేర్చలేకపోయారని అన్నారు. శ్రీరాంపూర్ పర్యటనలో కార్మికుకలు ఒకే రిమెట్ బటన్ సిస్టంతో ఆరు కొత్త గనులను ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేసి నేటికి దాదాపు 8 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు హామీలను నెరవేర్చలేకపోయారని అన్నారు. సింగరేణి కార్మికుల పక్షాన కోట్లాడాల్సిన అధికార పార్టీ కార్మిక సంఘంమైన టిబిజికెఎస్ కేవలం పైరవీలకే పరిమితమై కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. తమ రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగు అందిస్తున్న సింగరేణి కార్మికుల పిల్లల కోసం విడుదల చేసే నోటిఫికేషన్‌లో టిఎస్‌పిఎస్‌సి నోటిఫికేషన్లలో మాదిరిగా వయస్సును సడలింపు చేసి కార్మికుల పిల్లలకు భవిష్యత్‌ను సింగరేణిలో కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఈ సారి తప్పకుండా రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, సంపత్, గడ్డం క్రిష్ణ, పృథ్వీ, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, దూళికట్ట సతీష్, వీరబోయిన రవి యాదవ్, చుక్కల శ్రీనివాస్, గడ్డం శేఖర్, నాయిని ఓదెలు, కొమ్ము శ్రీనివాస్, మిట్టపల్లి మహేందర్ తదితరులున్నారు.

## మానేరు ఇసుక తెచ్చుకోండి

- అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

**వీర్నపల్లి, ప్రభాతవార్త:** వీర్నపల్లి మండలం ఎరగ్రడ్డతండా, రంగంపేటలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ పర్యటించారు. నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. మార్చిలోపు మిగితా ఇళ్ల నిర్మానం ప్రారంభించాలని ఆదేశించారు. సర్పంచి దినకర్, ఎంపీటీసీ అరుణ్‌కుమార్ ఇసుక కొరత ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణాలకు మానేరు ఇసుకను తెచ్చుకోండని చెప్పారు. ఎవరైనా ఇసక తరలింపు అడ్డుకుంటే కేసులు చేయిస్తామంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ కళావతి, ఎంపీపీ భూల, సెస్ డైరెక్టర్ మల్లేశం, తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్, డీటీ ప్రవీణ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, ఏఐబీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌నాయక్, సంతోష్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

